ఎడిటర్ : రత్నం వారారాజా

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్, బుధవారం 3 డిసెంబర్ 2025సంపుటి 99 సంచిక :5 పేజీలు 8వెల/5 రూ

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



సర్‌పై చర్చకు

## అధికారపక్షం అంగీకారం

ఫలించిన విపక్షాల పట్టుదల

అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా భేటీ

9న 'సర్'పై చర్చకు గ్రీన్‌సిగ్నల్

2లో..

## యూకే నుంచి భారతీయుల తిరుగుపయనం



3లో..

అధిష్టానం చేతిలోనే

## డీకే భవితవ్యం !

ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడే ఆయన సీఎం

డీకేకు సీఎం పదవిపై సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు

నాటు కోడితో సిద్ధరామయ్యకు బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చిన శివకుమార్

పార్టీలో ఐక్యతను చాటిచెప్పేందుకే ఈ భేటీ అన్న నేతలు

8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహిస్తామని వెల్లడి



2లో..

మంచి సర్పంచులతోనే

# గ్రామాల అభివృద్ధి

ఎడ్యుకేషన్ అండ్ ఇరిగేషన్ పాలసీని అమలు చేస్తున్నం

దేశంలోనే ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీ ఉన్న రాష్ట్రం తెలంగాణ

మంచి సర్పంచులతోనే గ్రామాల అభివృద్ధి

కొత్తగూడెం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభం



**భద్రాద్రి కొత్తగూడెం, 2 డిసెంబర్, తరంగాలు:** ఒక ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఎడ్యుకేషన్ అండ్ ఇరిగేషన్ పాలసీని అమలు చేయాలన్న తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఆకాంక్షను రాష్ట్రంలోని ప్రజా ప్రభు త్వం, ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో మంగళవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయాన్ని ఆయన ప్రారంభించా రుఈ సందర్భంగా కొత్తగూ డెంలో ఏర్పాటు చేసిన బహిరంగా సభలో ముఖ్య మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సా ధన ఉద్య మానికి పునాది పడిన పాల్వంచ లో తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయటం గర్వకారణమన్నారు. దేశంలోనే

వివరాలు 2లో..

# ఉత్తర తెలంగాణ.. సింహద్వారం!

- పట్టాలెక్కుతున్న ప్యారడైజ్‌శామీర్‌పేట ఫ్లైవర్
- రక్షణ శాఖకు చెందిన 65 ఎకరాల భూమి అప్పగింతతో ముందుకు..
- ఈపీసీ పద్ధతిలో రూ. 2,232.89 కోట్లతో నిర్మాణం
- కరీంనగర్, సిద్దిపేట, పెద్దపల్లి, జగిత్యాల, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలకు ప్రధాన రహదారి
- దేశంలోనే పొడవైన ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌గా రికార్డు
- మొత్తం పొడవు 18.1 కి.మీ.. హకీంపేట వద్ద 450 మీటర్ల టన్నెల్ నర్మాణంలో నాణ్యత, పనులపై పర్యవేక్షణ అవసరం
- నిర్దేశిత సమయంలోగా పూర్తిచేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలి 2029 ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా ఎలివేటెడ్ కారిడార్



**హైదరాబాద్, 2 డిసెంబర్, తరంగాలు:** 'దేశంలోనే పొడవైన ఎలివేటెడ్ రోడ్ కారిడార్'గా రికార్డు సృష్టించడానికి మరికొద్ది నెలల సమయం మిగిలింది. ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధా న రహదారి అయిన రాజీవ్రహదారిపై సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు నిర్మిస్తోన్న ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌కు సంవత్సరాల నిరీక్షణ తరువాత మోక్షం కలిగిందిపనులు శరవేగం తో ప్రారంభించి నిర్దేశించుకున్న సమయంలోగా పూర్తిచేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. ఉత్తర తెలంగాణకు సింహద్వారంగా పేర్కొనదగ్గ ప్యారడైజ్ పేట మధ్య నిర్మిస్తోన్న 18.1 కి.మీ. పొడవైన ఎలివేటెడ్ రోడ్ కారిడార్.. హైదరాబాద్

వివరాలు 2లో..

# హిల్ట్‌పై పోరుబాట

నేడు, రేపు పారిశ్రామికవాడల్లో బీఆర్ఎస్ పర్యటన

-8 నిజనిర్ధారణ బృందాల ఏర్పాటు

-నాయకులకు దిశానిర్దేశం చేసిన పార్టీ నేత కేటీఆర్



**హైదరాబాద్, 2 డిసెంబర్, తరంగాలు:** హైదరాబాద్ పారిశ్రామికవాడ ల్లోని భూముల బాదలాయింపు (హిల్ట్) వ్యవహారంలో బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిల్ట్ పాలసీతో కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించనుంది. పారిశ్రామిక వాడల్లో పర్యటించేందుకు ఎనిమిది నిజనిర్ధారణ బృందాలను బీఆర్ఎస్ ఏర్పాటు చేసిం ది. ఈ నెల 3, 4వ తేదీల్లో పారిశ్రామిక వాడల్లో పార్టీ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. ఈమేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయి పర్యటనపై దిశానిర్దేశం చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. రూ.5 లక్షల కోట్ల కుంభకోణం నిజానిజాలను ప్రభు త్వం ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారుగత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమా రు 9,300 ఎకరాల భూములను మార్కె ట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర

వివరాలు 3లో..

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్



2లో..



# క్షమాపణ చెప్పాలి

పవన్ సినిమాలు రిలీజ్ కానివ్వం

-ద్వేషపూరితంగా మాట్లాడటం సరికాదు

-చిరంజీవి సూపర్ మ్యాన్.. ఆయన ఎప్పుడూ వివాదాలకు దూరం

-సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, 2 డిసెంబర్, తరంగాలు:** కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలినట్టు ఉంది అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారుతెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి పదమూడేళ్లు

వివరాలు 3లో..

## విద్యుత్ ప్రాజెక్టులకు 60 రోజుల్లో కార్యరూపం



3లో..

## ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత..



3లో..

## సర్‌పై చర్చకు అధికారపక్షం అంగీకారం

న్యూఢిల్లీ, డిసెంబర్ 2: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు ఎట్టకేలకు అధికార పక్షం అంగీకరించింది. రెండు రోజులుగా విపక్షాలు చేస్తున్న డిమాండ్‌కు దిగి వచ్చి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. 'సర్'పై లోక్‌సభలో చర్చ జరగాల్సిందేనని, విధి నిర్వహణలో మరణించిన 28 మంది బూత్ లెవల్ ఆఫీసర్ల (బీఎల్వోల) అంశంపైనా మాట్లాడాల్సి ఉందని విపక్షాలు పట్టుబడుతున్నాయిఇదే డిమాండ్‌తో సోమవారం జరిగిన సభ మరుసటిరోజుకు వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే డిమాండ్‌తో విపక్షం పట్టుబట్టి వాకౌట్ చేసింది. రెండో రోజు మంగళవారం కూడా అదే పరిస్థితి ఎదురైంది. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైన తర్వాత కేవలం 15 నిమిషాల పాటు మాత్రమే సభ సజావుగా సాగింది. మధ్యాహ్నం తిరిగి సమావేశమైన 9 నిమిషాల్లోనే సభ మళ్లీ వాయిదా పడిందినిరసనల మధ్యనే గత సమావేశాల్లో సభ ఆమోదించిన బిల్లుల జాబితాను లోక్‌సభ జనరల్ సెక్రటరీ చదివి వినిపించారు. సభ మళ్లీ వాయిదా వేసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 3 గంటలకు పార్లమెంట్ హౌస్‌లోని తన ఛాంబర్‌లో అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశమయ్యారు. సమావేశానంతరం కాంగ్రెస్ విప్ కే సురేష్ మాట్లాడుతూ.. ఈ నెల 9న లోక్‌సభలో 'సర్'పై చర్చ జరుగుతుందని స్పష్టం చేశారుసభలో 10 గంటల చొప్పున రెండు డిబేట్లకు సమయం కేటాయించారని, అవసరమైతే సమయం మరింత పొడిగించే అవకాశం ఉంటుందని చెప్పారు. విపక్షం 'సర్'పైనే కాకుండా, మరింత లోతుగా ఎన్నికల సంస్కరణల అంశాన్నీ చర్చించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసిందికేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మం త్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడుతూ.. 'సర్'పై మాట్లాడేందుకు తాము సిద్ధమని ప్రకటించారు. కానీ, పతిపక్షం ఒక నిర్దిష్ట కాలపరిమితి కావాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈనెల 8 తేదీ సభలో చర్చ జరుగుతుందని తెలిపారు.

## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయాన్ని ఇకనుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా.. ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చిందిరాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం నుంచి సూచనలు వచ్చాయి. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్లు సమాచారం. సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలను న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి మార్చనున్నారు. వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్-1లో ఒక భవనాన్ని సేవాతీర్థ్-1గా పిలవనున్నారు. దానిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్-2, సేవాతీర్థ్-3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి. ఇప్పటికే ఎన్‌క్లేవ్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

# విద్యుత్ ప్రాజెక్టులకు 60 రోజుల్లో కార్యరూపం

అమరావతి రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా అధికారులు చూడాలని, క్షేత్రస్థాయి సమస్యలుంటే పరిష్కరించి అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందన్నారు. విద్యుత్ సంస్థలు తీసుకున్న రుణాలపై వడ్డీ భారాన్ని, విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యుత్ సంస్థల సమర్థ నిర్వహణ ద్వారా ఛార్జీలు పెంచి ప్రజలపై భారం వేయకుండా చూడగలిగామని సీఎం పేర్కొన్నారు. విద్యుత్ శాఖపై సచివాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల సీఎండీలు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి. ఉత్పత్తికి లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలి. కీలకమైన పరిశ్రమలుగా ఫెర్రో ఎల్లాయీస్‌ను గుర్తించి, వాటికి ప్రోత్సాహకాలు మరో ఏడాది పొడిగిస్తున్నాం. దీనివల్ల ప్రభుత్వంపై రూ.1,053 కోట్ల భారం పడనుంది. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, సాగునీటి ప్రాజెక్టుల దగ్గర పీఎస్‌పీ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను జెన్‌కో, జలవనరుల శాఖ అధికారులు కలిసి అధ్యయనం చేయాలి. ఐదేళ్లలో ఆర్టీసీ 1,000 ఈవీ బస్సులు కొనుగోలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 5వేల ఈవీ ఛార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి' అని నిర్దేశించారు. సమీక్షలో సీఎం సూచనలివీ.విద్యుత్ శాఖపై సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, అధికారువిద్యుత్ సరఫరాలో పంపిణీ నష్టాలు తగ్గా డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించాలి. సరఫరా, పంపిణీ నష్టాలు 9.2 శాతం నుంచి 2029 నాటికి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలి. పంపిణీ సంస్థలు నాన్‌టారిఫ్ ఆదాయంపై దృష్టి పెట్టా థర్మల్ విద్యుత్ కేంద్రాల నుంచి వచ్చే బూడిదను వివిధ అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలి. థర్మల్ కేంద్రాల కాలుష్య నియంత్రణకు ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేయించా

పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ఇళ్లపై సౌరవిద్యుత్ యూనిట్ల ఏర్పాటు త్వరితగతిన పూర్తిచేయాలి. వీటితో ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను వినియోగదారులు వాడుకోగా మిగిలింది గ్రిడ్‌కు అందించాలి వ్యవసాయానికి సౌర విద్యుత్ అందించేందుకు నిర్దేశించిన పీఎం కుసుమ్ కింద రెండోదశలో 4,792 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయాలి. పీఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖల భూముల్లో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం కల్పించాలి. వినియోగదారులను విద్యుత్ ఉత్పత్తిదారులుగా మార్చాలి. 483 ప్రభుత్వ భవనాలపై సౌరఫలకాలు ఏర్పాటు చేసి 150 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కార్యాచరణ చేపట్టాకొనుగోలు వ్యయం యూనిట్‌కు 20 పైసలు తగ్గించాం: సీఎంవిద్యుత్ కొనుగోలు వ్యయాన్ని గత ఏడాదితో పోలిస్తే.. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో యూనిట్‌కు 20 పైసల చొప్పున తగ్గించినట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఈపీఎంఎస్ విధానంలో నిరంతర పర్యవేక్షణ ద్వారా రూ.500 కోట్ల వరకు ఆదా చేసినట్లు వివరించారు.

## మంచి సర్పంచులతోనేగ్రామాలఅభివృద్ధి

మొదటి పేజి తరువాయి

ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీ ఉన్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారురాష్ట్రానికి వెలుగును అం దించే థర్మల్ విద్యుత్ కేంద్రానికి ఈ ప్రాంత ప్రజలు వేలాది ఎకరాలను భూములను ధారాదత్తం చేస్తే, ఆనాటి పాలకులు స్థానికులను విస్మరించి ఆంధ్ర వలస వాదులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంతో తెలంగాణ ఉద్యమానికి పునాది పడిందని గుర్తు చేశారు. అందుకు ప్రతిఫలంగా ప్రపంచంలోనే పాల్వంచ పేరును అగ్రభాగంలో నిలపాలని దేశంలో ఎక్కడా కూడా మన్మోహన్ సింగ్ పేరు పెట్టకముందే పాల్వంచలో ఏర్పాటు చేస్తున్న ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయానికి పెట్టినట్లు స్పష్టం చేశారుఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న భారతదేశానికి ప్రధానిగా బాధ్యత చేపట్టి, అభివృద్ధి పథంలో ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, ఈ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపదను వెలికి తీసి ప్రపంచ స్థాయిలో నిలపాలనే ఉద్దేశంతోనే పాల్వంచలో ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పా టు చేశామన్నారు. ఖమ్మం జిల్లా అంటే కాం గ్రెస్‌కు కంచుకోటాని, నేటి ప్రజా పాలన ఏ ర్పాటుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అండగా నిలిచారన్నారు. ప్రపంచస్థాయికి వర్సిటీ: భటిడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని చెప్పారు. త్వరితగతిన యూనివర్సిటీని అందుబాటులోకి తీసు కొచ్చి ఈ ప్రాంతంలోని అపార ఖనిజ సంపదపై పరిశోధనలు చేసే స్థాయికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. భూమి పూజ చేసుకున్న దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బిల్డింగులు, సకల సౌకర్యాలు పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారుపూర్తిస్థాయి ఎర్త్ సైనెన్స్ యూనివర్సిటీ ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేదన్నారు. ఎర్త్ సైనెన్స్ యూనివర్సిటీ ద్వారా భూమి, భూమి లోపల ఉన్న పొరలు, భూమి లోపల ఉన్న ఖనిజాలు, భూమి చుట్టూ ఉన్న అనేక అంశాల పైన పరిశోధనలు చేయడమే కాకుండా తద్వారా ఈ దేశానికి, ప్రపంచానికి విజ్ఞానాన్ని అం దించే అద్భుత కార్యక్రమానికి, అత్యున్నత యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూమి పూజ చేసి పనులు మొదలు పెట్టామన్నారుయూనివర్సిటీతో దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మంత్రి తు మ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. దేశానికే తలమానికంగా ఎర్త్ సైన్స్ విశ్వవి ద్యాలయాన్ని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు మీద కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా తరఫున సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఆ నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుకొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజక వర్గంపై ప్రత్యేకమైన ప్రేమతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న, ఎర్త్ యూనివర్సిటీని ఈ ప్రాంతానికి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీలు రామసహాయం రఘురామారెడ్డి, పోరిక బలరాం నాయక్, అటవీ శాఖ అభివృద్ధి చైర్మన్ పోదేం వీరయ్య, ఎ మ్మెల్యేలు పినపాక పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, మట్టారాగమయి, తెల్లం వెంకట్రావు, రామ్ దాస్ నాయక్, జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, ఆర్డీఓ మధు, ప్రిన్సిపాల్ జగన్మోహన్ రాజు పాల్గొన్నారు.

మంత్రులతో కలిసి పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోండి

రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఉంటే ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని సీఎం రేవంత్ అన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఓటనే ఆయుధంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లపాటు రాష్ట్రం నిర్లక్ష్యానికి గురైౖ, చేపట్టిన ప్రాజెక్టులు పొలాలకు నీరు అందించలేదన్నారు.ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంట్లో మాత్రం కాసుల వర్షం కురిసిందని ఆరోపించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను పొలాలకు మళ్లించి శ్యామలం చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని చెప్పారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో మంత్రులతో కలిసి పనిచేసే అభ్యర్థులను ఎన్నుకొని, గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాను అభివృద్ధి లో అగ్ర భాగంలో నిలిపేందుకు అవసరమైన నిధులను సహచర మంత్రుల సహకారంతో సమకూరుస్తామని హామీ ఇచ్చారు.

## అధిష్ఠానం చేతిలోనే డీకే భవితవ్యం !

% బెంగళూరు, డిసెంబర్ 2: కాంగ్రెస్ అధిష్ఠా నం 'చేతి'లోనే డీకే శివకుమార్ భవితవ్యం ఉం దని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య అన్నారు. అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడే డీకే ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. కర్ణాటక రాజకీయాల్లో నెలకొన్న నాయకత్వ పోరు ఊహాగానాల మధ్య ముఖ్యమంత్రి సిద్ధరామ య్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మధ్య కీలక భేటీ జరిగిందిబెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న డీకే శివకుమార్ నివాసానికి మంగళవారం సీఎంసిద్ధరామయ్య అల్పాహార విందుకు హాజరయ్యారు. శివకుమార్, ఆయన సోదరుడు, మాజీ ఎంపీ డీకే సురేశ్.. సిద్ధరామయ్యకు సాదరంగా స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికలపైనే ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారుఅల్పాహారం అనంతరం అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు ఇతర విషయాలపై చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి అధిష్ఠానం పిలిస్తే తాము ఢిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని, రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 8న కాంగ్రె స్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పా ట్లు చేస్తున్నామని వెల్లడించారు.సిద్ధూకు నాటుకోడి విందసిద్ధరామయ్యకు అత్యంత ఇష్టమైన 'నాటు కోడి' వంటకాలను ఈ విందులో ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు శివకుమార్ ముందే వెల్లడించారు. అల్పాహారంలో నాటుకోడి కూర, ఇడ్లీ, ఉప్మా, దోశ, కాఫీ అస్వాదిస్తూ ప్రస్తుత పరిణామాలపై చర్చించుకున్నారు. 'కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మేమిద్దరం కలిసికట్టుగా కృషి చేస్తాం' అని ఆయన సోమవారం ట్వీట్ చేశారుసీఎం పదవి కోసం ఇద్దరు నేతల మధ్య పోటీ ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని ఇరువురు నేతలు ఇదివరకే స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. హనుమాన్ జయంతి సందర్భంగా డీకే శివకుమార్ చేసిన ట్వీట్ రాజకీయంగా చర్చనీయాంశమైంది. కష్టాలను తొలగించే మారుతి రాయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉత్తర తెలంగాణ.. సింహద్వారం!

మొదటి పేజి తరువాయి

ఉత్తర తెలంగాణ కారిడార్‌లో అభివృద్ధికి వంతెనలా మారనుంది.రక్షణ శాఖ భూములతో ముందుకు..జంటనగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లను ఉత్తర తెలంగాణతో కలిపే ముఖ్యమైన రహదారి రాజీవ్ రహదారి. అయితే ఈ రోడ్డులో పక్కా తెలంగాణ ప్రాంతాలు.. తిరుమలగిరి, ఆల్వాల్, బొల్లారం, యాప్రాల్, హకీంపేట, శామీర్‌పేట, మేడ్చల్ లాంటి ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ అనేది సంవత్సరాలుగా సమస్యగా పరిణమించింది. 2015 లో ఈ ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌కు డీపీఆర్ తయారైనా.. కేంద్ర రక్షణశాఖ పరిధిలోని 65 ఎకరాల భూముల బదలాయింపు అనే ది కీలకంగా మారిందికేంద్ర రక్షణశాఖతో మంతనాలు, సంప్రదింపుల అనంతరం ఎట్టకేలకు సరైన భూములను వేరే ప్రాంతంలో కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నుంచి.. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇవ్వడతో ఈ రోడ్ కారిడార్‌కు కావాల్సిన రక్షణ శాఖ భూములను బదలాయించేందుకు పచ్చజెండా ఊపారు. సాక్షా త్తు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోనే దీనికి సంబంధించిన ఒప్పందం కూడా జరిగింది. దీనితో ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌కు మార్గం సుగమం అయ్యింది.

**రూ. 2,232.89 కోట్లతో..**

ఈ రోడ్డును ఎలాగైనా నిర్మించి.. ఉత్తర తెలంగాణకు ఈ ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌ను సింహద్వారంగా మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు దలతో సాధించింది. మొత్తం 197.2 ఎకరాల స్థలాన్ని సేకరించాల్సి ఉంది. ఇందులో రక్షణ శాఖకు చెందిన 65 ఎకరాలు అప్పగించేందుకు కేంద్రం అంగీకరించడంతో పనుల్లో వే గం పెంచింది. 18.1 కి.మీ పొడవైన ఎలివేటె డ్ కారిడార్‌లో.. 11.65 కి.మీ పొడవైన ఫ్లఓవర్ నిర్మించనున్నారు. హకీంపేట ఏయిర్ ఫోర్స్ స్టేషన్ వద్ద 450 మీటర్ల పొడవైన టన్నెల్ (సొరంగం) నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టును రూ. 2232.89 కోట్లతో ఈపీసీ (ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) పద్ధతిలో దీనిని నిర్మి ంచనున్నారు. ఈ నిధులను న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) నుంచి రుణంగా తీసుకోనున్నారు.

**ప్రగతికి మార్గం..**

ప్యారడైజ్ మధ్యలో నిర్మిస్తున్న ఈ ఎలివేటెడ్ రోడ్ కారిడార్ అనేది కేవలం ఒక ఫ్లఓవర్ కాదు.. దేశంలోనే పొడవైన ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌గా చరిత్ర సృష్టించనుంది. పైగా 11 కి.మీ.లకుపైగా పొడవైన ఫ్లఓవర్ కావడంతో అంతర్జాతీయ స్థాయిలో, ప్రమాణాలతో నిర్మిస్తున్న అర్బన్ కారిడార్‌గా గుర్తింపుపొందనుందిహెచ్ఎండీఏ ఆధ్వర్యంలో నిర్మించనున్న కీలకమైన ప్రాజెక్టుగా ఇది నిలవనుంది. ఉత్తర తెలంగాణ మధ్యలో అభివృద్ధి, ప్రగ తికి ఇది మార్గంగా ఉపయోగపడనుం ది. పారిశ్రామికంగా కూడా ఉత్తర తెలంగాణ జిల్లాలు మధ్యలో ఇండస్ట్రియల్ కారిడార్‌గా కూడా ఇది అభివృద్ధి చెం దనున్నదిఅయితే ఉన్నపళంగా ఇది పూర్తికాదు.. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించా ల్సిన సమస్యలు కొన్ని ఉండనే ఉన్నాయి. ఇందులో ప్రైవేటు భూముల సేకరణ, ఇప్పటికే కొందరు తమ తమ ఆస్థుల స్వాధీనంపై కోర్టుకు వెళ్లారు. అలాగే ఈ ప్రాజెక్టు కోసం సేకరించే భూముల విషయంలో సహాయ, పునరావాస చర్యలు పకడ్బందీగా తీసుకోవాల్సి ఉంది. దీనితోపాటు రక్షణ విభాగం, దళాలున్న ప్రాంతాల్లో నిర్మాణ పనుల విషయంలో ప్రభుత్వం జోక్యం అవసరం. గంటవరకు తగ్గనున్న సమయం.. ప్రతిరోజూ వందలాది బస్సులు, వేలాది వాహనాలు, లక్షలాది మంది ప్రయాణీకులతో ఉత్తర తెలంగాణ సింహద్వారం అనతగ్గ రాజీవ్ రహదారి కళకళలాడుతుంది. అయితే ప్యారడైజ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు తీవ్రమైన ట్రాఫిక్ ఎప్పుడూ ఈ రోడ్డులో ప్రయాణీకులను భయపెడుతూనే ఉంటుందిపైగా ఈరోడ్డుకు ఇరువైపులా కొన్ని కిలోమీటర్ల దూరం వరకు విస్తరించిన కార్యాలయాలు, వ్యాపార, విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ కాలనీలకు వచ్చీపోయే ప్రజలతో నిత్యం రద్దీగా ఉంటుంది. అనేకచోట్ల ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద చాలాసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి. ఇక వర్షాకాలం సంగతి సరేసరి.. ఎప్పుడు ట్రాఫిక్ జాం అవుతుందో.. క్లియరెన్స్‌కు ఎంత సమయం పడుతుందో దేవుడికే తెలియాలిఈ నేపథ్యంలో ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు ఎలివేటెడ్ రోడ్ కారిడార్ పూర్తయితే.. రోడ్డుకు ఇరువైపులా కాలనీలకు, వ్యాపార, విద్యా సంస్థలకు వెళ్లేవారికీ ఎలాంటి అడ్డంకులు ఉండవు. అలాగే సిద్దిపేట, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లవైపు వెళ్లేవారు నిరాఘాటంగా ప్రయాణించవచ్చు. ఎలాంటి ట్రాఫిక్, సిగ్నళ్లు, మూలమలుపులు లేకుండా ప్యారడైజ్ నుంచి నేరుగా శామీర్‌పేట వరకు ప్రయాణించే వెసులుబాటు కలుగుతుంది. దీనివల్ల సుమారు గంట ప్రయాణ సమయం తగ్గుతుందని అంచనా.వచ్చే ఎన్నికల్లో ప్రచారాస్త్రంగా.. ఈ ప్రాజెక్టు పూర్తయితే క్రెడిట్ అంతా సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది. ఇందుకు ఏకైక మార్గం.. నిర్దిష్ట కాలంలో ఎలివేటెడ్ కారిడార్‌ను పూర్తిచేయడమే. ఇందుకు ప్రత్యేకంగా సీఎం చర్యలు తీసుకోవాలి. ఈ ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌ను ఒక కొలిక్కి తీసుకురావడానికి సీఎం ఎంతో కృషి చేశారుఈ నేపథ్యంలో దీనిని సకాలంలో పూర్తి చేయాల్సిన బాధ్యతతోపాటు.. నాణ్యతతో చేయించాల్సిన బాధ్యతకూడా ఆయనపై ఉంది. ఎందుకంటే.. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజల ఎన్నో ఏండ్ల కల ఇది. దీనిని సకాలంలో పూర్తిచేస్తే.. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రధాన ప్రచారాస్త్రంగా మారుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదుపనుల్లో నాణ్యత.. పర్యవేక్షణ అవసరం..ఇదంతా ఒక ఎత్తు అయితే.. ని ర్మాణం విషయంలో ప్రభుత్వం దృ ష్టి పెట్టాల్సిన అంశాలు మూడు ఉన్నాయి. ఇందులో ఈ ఎలివేటెడ్ రోడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి ప్రతి వారం, ప్రతి నెల నిర్దేశిం చుకున్న పనులు.. పూర్తయ్యాయా లేవా.. అనేలా పర్యవేక్షించాల్సిన బా ధ్యత ప్రభుత్వంపై ఉందిఇందుకు ఒక ఉన్నతాధికారుల బృందాన్ని పురమాయిస్తేగానీ అనుకున్న సమయంలోగా పూర్తిచేయలేం. ఇక రెం డో అంశం.. నాణ్యత.. ఈ విషయం లో ఇంజనీరింగు విభాగంతోపాటు. క్యాలిటీ కంట్రోల్ విభాగం కూడా ప్రతినిర్మాణ పనిపై దృష్టి సారించాల్సి ఉంది. అలా చేస్తేగానీ.. ఉత్తర తెలంగాణకు సింహద్వారంగా చెప్పుకునే ఈ ఎలివేటెడ్ రోడ్ కారిడార్ పదికాలాల పాటు నిలుస్తుంది. పర్యవేక్షణడీపీఆర్ తయారీ నుంచి మొదలుకుని.. ఎలివేటెడ్ రోడ్ కారిడార్ నిర్మాణం పూర్తయ్యేవరకు పర్యవేక్షణ అనేది తప్పనిసరి. సగం రాష్ట్రానికి ఇది ప్రధాన రహదారి కావడంతో అదేస్థాయిలో దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. నిర్మా ణ పనులు సరిగాసాగుతున్నాయా.. సాంకేతికాంశాలు, ఇంజనీరింగు అంశాల పరంగా ఎలాంటి లోటు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యతలను ఒక బృందా నికి అప్పగించాలి. తద్వారా అనుకున్నట్టుగా.. అనుకున్న పనులు.. అనుకున్న సమయంలోగా పూర్తిచేసి శభాష్ అనిపించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఒడిసిపట్టుకోవాలి.

# హిల్ట్‌పై పోరుబాట

మొదటి పేజి తరువాయి

జరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశా న వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేలకోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డార క్లస్టర్లలో పర్యటన.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయన్నారు. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచాలని దిశానిర్దేశం చేశారువీటితోపాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమే మి చేయవచ్చు.. అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకా లం డిమాండ్లు, ఆకాంక్షలను కూడా పార్టీ నేత లు తెలుసుకోవాలని తెలిపారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూ ములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించాలన్నారు.నిజనిర్ధారణ బృందాల పర్యటన వివరాలు..డిసెంబర్ 3, 4 తేదీలలో హిల్ట్ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా క్లస్టర్-1లో మాజీ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్ పర్యటిస్తారుమెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాం తాలను సందర్శిస్తారు. అలాగే క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారుక్లస్టర్-3కు సంబంధించి మధుసూద నాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడలను విజిట్ చేస్తారు. ముఖ్యంగా క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారమరోవైపు క్లస్టర్-5లో తలసాని శ్రీనివాస్ యా దవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు.. సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారుక్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి కాటేదాన్ మరియు హయత్ నగర్‌లో పర్యటిస్తారు. చివరగా క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమూద్ అలీ, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం.. చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితు లను పరిశీలించనున్నారు.

## యూకే నుంచి భారతీయుల తిరుగుపయనం

లండన్/హైదరాబాద్: ఉన్నత చదువుల కోసం.. మెరుగైన కెరీర్ కోసం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు వెళ్లిన భారతీయుల్లో పెద్దఎత్తున వెనుదిరుగుతున్నారు. గడిచిన కొన్నేళ్లలో ఇప్పుడున్న వేవ్ అతిపెద్దదని విశ్లేషకులు చెప్తున్నారు. యూకే ప్రభుత్వం ఇమ్మిగ్రేషన్ నిబంధనలు అత్యంత కఠినతరం చేయడంతోనే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడుతున్నారుఅధికారిక గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది జూన్ నాటికి యూకే నుంచి సుమారు 74,000 మంది భారతీయులు తిరుగుపయనమైనట్లు ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. వీరిలో స్టడీ వీసాలపై వెళ్లిన వారు 45,000 మంది, పని వీసాలపై వెళ్లిన వారు 22,000 మంది. ఇతర వీసాలపై వెళ్లినవారు 7,000 మందితిరుగుపయనంలో భారతీయులు ప్రథమస్థానంలో ఉండగా, ఆ తర్వాతి స్థానంలో చైనీయులు ఉన్నారు. యూకే నుంచి 42,000 మంది చైనీయులు తిరుగుపయనమయ్యారు. వలసల రేటు 80శాతం నమోదైందని అక్కడి అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2021 తర్వాత ఇదే అతిపెద్ద వలసల వేవ్ అని స్పష్టం చేస్తున్నాయిపనిపరమైన వీసాలు, పోస్ట్- స్టడీ వర్క్ వీసాలకు సంబంధించిన నిబంధనలు కఠినతరంగా మారిన తరుణంలో విద్యార్థులు, ఉద్యోగులు వాటికి తాళలేక స్వస్థ లాలకు వెళ్తున్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు కంపెనీలు ఎక్కువ వేతనాలు ఇవ్వాలనే మార్గదర్శకాలు, పోస్ట్-గ్రాడ్యుయేట్ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను అక్కడికి తీసుకెళ్లడంపై నిషేధం ఉండటం ఇతర కారణాలు.

## ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత.. ఒకరి పరిస్థితి విషమం

కృష్ణవేణి చౌక్: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఇవాళ ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

## అర్ధరాత్రి వరకు కొనసాగిన నామినేషన్లు




పాలేరు ఆర్సీ,02 డిసెంబర్ ( తరంగాలు) : కూసుమంచి మండలంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ మంగళవారం ఆఖరు తేదీ కావడంతో అర్ధరాత్రి వరకు కొనసాగినట్టు అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గడువు పూర్తయిన కారణంగా ఆ సమయానికి అందుబాటులో ఉన్న అభ్యర్థుల అధికారులు స్వీకరించారు నామినేషన్లను అధికారులు స్వీకరించారు. కూసుమంచి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో సమయం తీరిన తర్వాత నామినేషన్ కేంద్రంలో సుమారు 50 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు బారులు తీరారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి నామినేషన్ స్వీకరిస్తామని ఎంపీడీవో తెలిపారు. అభ్యర్థులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని అధికారులు తెలిపారు.

# క్షమాపణ చెప్పాలి

మొదటి పేజి తరువాయి

కావస్తున్నా, ఇంకా ద్వేషపూరితంగా మాట్లాడటం సరికాదని మంత్రి సూచించారు. మంగళవారం ఆయన గాంధీభవన్ ఆవరణ లో మీడియాతో మాట్లాడుతూ.. తను చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ ప్రజలకు పవన్ బేషరతుగా క్షమాపణలు చెప్పా లని డిమాండ్ చేశారు.పవన్ క్షమాపణ చెప్పకపోతే ఆయన సినిమాలను ఆడని వ్వమని హెచ్చరించారు. చిరంజీవి సూపర్ మ్యాన్ అని, ఆయన ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉంటారని అన్నారు. కానీ పవన్ కల్యాణ్ కొత్తగా రాజకీయాల్లోకి వచ్చి డిప్యూటీ సీఎం అవ్వగానే తెలిసీ తెలియక మాట్లాడారో.. కావాలనే మాట్లాడారో కానీ, క్షమాపణ చెప్పాలన్నారుఅలాచేస్తేనే కనీసం ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు అయినా థియేటర్లో ఆడతుందని, లేదంటే ఆయన సినిమాలు తెలంగాణలో విడుదల కానివ్వమని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఈ విషయం చెబుతున్నానని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని, హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. మా రేషాన్ని గిచ్చొద్దుయాక్టర్‌వా.. డిప్యూటీ సీఎంవాఆంధ్రాలో తుఫానొచ్చి మా ఊర్లు మునుగుతుంటే మేమేమన్న అంటున్నమాఅక్కడ కొబ్బరిచెట్లెండిపోతే మేమెట్ల కారణమైతంఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యా ణ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆక్షేపణీయమని, ఆయన తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోతే, తెలంగాణ ప్రజల 'దిష్టి' తగిలిందని పవన్ వ్యాఖ్యానించడం ఏమిటని మంత్రి మండిపడ్డారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి దేశంలో ఉన్నతంగా ఎదగాలని, తెలంగాణ రేషాన్ని గిచ్చొద్దన్నారమంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల భావంతో ఉండే రాష్ట్రాలు. కానీ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కల్యాణ్ వివేకవంతుడా లేక అవివేకవంతుడా?. నువ్వు యాక్ట ర్‌వా, డిప్యూటీ సీఎంవా?' అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో తుపాన్లు వస్తే తెలంగాణలో ఊర్లు మునిగిపోతున్నప్పుడు తాము దానిని ప్రకృతి వైపరీత్యంగానే భావించాం తప్ప, ఆంధ్రప్రదేశ్‌ను తప్పుపట్టలేదన్నారుఅక్కడెక్కడో కొబ్బరి చెట్లు ఎండిపోతే, తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందని నిందించడం తెలంగాణ ప్రజలకు కించపరచడమే అన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పెంచుతాయన్నారు. మిత్రపక్షంగా ఉన్న తెలంగాణ బీజేపీ నాయకత్వం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందించాలని మంత్రి డిమాండ్ చేశారు.

## సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి..

### కూసుమంచి ఎంపీడీవో జశ్వంత్ కుమార్




పాలేరు ఆర్సీ,02 డిసెంబర్ ( తరంగాలు) : ఎన్నికల విధులలో ఉన్న సిబ్బందిఅనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఆఖరిరోజు ఆయన మండలంలోని కూసుమంచి, కిష్టాపురం, చౌటపల్లి, గైగొళ్లపల్లి, నరసింహులగూడెం లలో నిర్వహిస్తున్న కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోటీదారులనుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించాలన్నారు. ఆదిశగా ఆర్ఓలు, ఏఆర్ఓలు సమన్వయం చేసుకుని స్వీకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి, డేటా ఎంట్రీ సిబ్బంది అందరూ కలిసికట్టుగా నామినేషన్ల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. పోటీదారులు సంబంధిత కేంద్రాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటిపన్ను చెల్లించేందుకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. ఎక్కడ ఏ లోపం జరగకుండా ఎన్నికల సంఘం నియమావళిననుసరించి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు ఎక్కడకూడా అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు నీరజ, నాగరాజు, రాజశేఖర్, చంటి, పాషా, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బైరి నరేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

### మూఢనమ్మకాల నిర్మూలన సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మంగళపల్లి శ్రీకాంత్



తొర్రూర్,డిసెంబర్ 2, తరంగాలు: మూఢనమ్మకాల నిర్మూలన సంఘం స్థాపించి ప్రజలను డా. బైరి నరేష్ చైతన్య పరుస్తున్నారు. నవంబర్ 30 ఆదివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లాలో ఒక పెళ్లి కార్యక్రమంలో పాల్గొనడం కోసం వెళితే గద్వాల్ జిల్లా పోలీసులు ఆయన్ని అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా, సరైన కారణాలు చూపించకుండా బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించి రోజంతా పోలీస్ వాహనం లోనే తిప్పారు. జిల్లాలో ఎటువంటి కార్యక్రమాలలో పాల్గొన కూడదు అని నిర్బంధించారు.ప్రజలను చైతన్యం చేసేవారికి రక్షణ కల్పించడం మానేసి అరెస్ట్ చేయడం సరైంది కాదు.ముందు రోజు రాత్రి గద్వాల్ టౌన్ చేరుకున్న డా. బైరి నరేష్ హౌసింగ్ బోర్డు కాలనీలో తన స్నేహితుడి కరుణాకర్ టీచర్ ఇంట్లో ఉన్నారు. అది తెలుసుకున్న పోలీసులు తెల్లవారు జామున 5:00 గంటలకే ఆ ఇంట్లోకి వెళ్ళడం. ఇంట్లో ఆడవారు ఉన్నపుడు లేడీ కానిస్టేబుల్ లేకుండా ఇంట్లోకి ప్రవేశించడం, ఆ ఇంటి వారిని ఎందుకు మీ ఇంట్లో డా. బైరి నరేష్ కి షెల్టర్ ఇచ్చారు అని బెదిరించడం, నిద్రిస్తున్న బైరి నరేష్ ను బలవంతంగా నిద్ర లేపడం, ఎటువంటి కారణాలు చూపించకుండా, నోటీసులు ఇవ్వకుండా, ఎక్కడికి తీసుకు పోతున్నారో చెప్పకుండా బలవంతంగా అరెస్టు చేసి పోలీసు వాహనంలో ఎక్కించుకొని తీసుకుపోయారు.డా. బైరి నరేష్ ను కలవడానికి వచ్చిన వారిని కలవ నీయలేదు. పెళ్ళి జరిగే ప్రదేశానికి వెళ్ళనీయ లేదు. పోలీస్ స్టేషన్ తీసుకు పోకుండా మధ్యాహ్నం రెండు గంటల వరకు వాహనంలోనే తిప్పారు. అతని కుటుంబానికి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. బైరి నరేష్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ తో అందరికీ సమాచారం తెలిసింది. దానితో పోలీసులపై వచ్చిన ఒత్తిడితో మధ్యాహ్నం తర్వాత హైదరాబాద్ పరిసరాల్లో రోడ్డు పై వదిలేసారు. అతను నేరస్తుడు కాదు, ఎటువంటి నిరసన కార్యక్రమం కోసం రాలేదు, ప్రజలను చైతన్యపరిచే సామాజిక ఉద్యమకారుడు. ఒక పెళ్ళి కోసం వస్తే తన్ని అరెస్ట్ చేయడం చాలా దుర్మార్గం.మూఢనమ్మకాల నిర్మూలన కోసం పని చేస్తున్న డాక్టర్ బైరి నరేష్ పనికి సహకరించ వలసిన పోలీసులు అడ్డుకున్నారు.ప్రజల హక్కులు కాపాడవలసిన పోలీసులే చట్ట విరుద్ధంగా ప్రవర్తించారు.పోలీసుల ఈ చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి. ఇది ఇలాగే వదిలేస్తే రేపు ఏ ఒక్కరూ ప్రజల్లోకి వెళ్ళరు.ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి పోలీసు చర్యలు సరైంది కాదు.

### కొనుగోలు కేంద్రాల్లోనే

## మద్దతు ధర లభిస్తుంది



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్. 02, తరంగాలు:కేసముద్రం మండలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి వారు నిర్వహించు పెనుగొండ, ధనసరి, ఉప్పరపల్లి, వరి కొనుగోలు కేంద్రాలను ,సహాయ వ్యవసాయ సంచారకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు ,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మరియు, సొసైటీ సీఈవో గోపాల మల్లారెడ్డి,తో కలిసి సందర్శించి వరి ధాన్యానికి మద్దతు ధర, పొందే విషయంలో రైతులను ఉద్దేశించి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చే ముందు 17 శాతం లోపు తేమ ఉండేటట్టు చూసుకొని, వారి పొలం వద్దనే ఆరబోసుకొని చెత్త,మట్టి పెల్లలు లేకుండా శుభ్రం చేసుకుని కొనుగోలు సెంటర్కు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న మరియు ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్ సాయి చరణ్, ఎం శ్రీనివాస్, డి రాజేందర్, రైతులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను

## ప్రకటించిన ఎమ్మెల్యే మురళి నాయక్



కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 0 2, తరంగాలు:కేసముద్రం మండల కేంద్రానికి చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు బానోత్ వీరన్న బిచ్య నాయక్ తండ ఎస్టి, క్యాంపు తండ సపావట్ జామ ఎస్టి, మర్రి తండ వాంకుడోత్ తేజ ఎస్ టి, సప్పిడి గుట్ట తండా భానోత్ బద్రు ఎస్టి, సర్వాపురం తండా బానోత్ దేవూజి ఎస్టి, మహమూద్ పట్నం కట్ల ఎల్లయ్య ఎస్టి, భూక్యారం తండా జాటోత్ సోమి ఎస్టి, ధర్మారం తండా భూక్య ఈశ్వరమ్మ ఎస్టి,పీక్లా తండా గుగులోత్ ఝాన్సీ ఎస్టీ,తౌరియా తండా భూక్య ఉమా ఎస్టీ, బెరువాడ గుగులోత్ బద్రి ఎస్టి, తాళ్ల పూస పల్లి కండే నాగన్న ఎస్సీ, వెంకటగిరి భూక్య సుగుణమ్మ ఎస్టి, అన్నారం బండి పృధ్వి బిసి, అర్పణ పల్లి చీర వెంకటమ్మ బీసీ,భవాని గడ్డ తండా నునావత్ లక్ష్మణ్ జనరల్,బోడ మంచ్యా తండ బోడ మంగ్య జనరల్,గాంధీనగర్ భుక్యా రామ్ చందర్, కాట్రపల్లి పాల్వాయి వెంకట్రెడ్డి జనరల్, కోరుకొండ పల్లి యాసాడి బాలాజీ రెడ్డి, రంగాపురం గొల్లపల్లి రాజేశ్వరి జనరల్, ఉప్పరపల్లి బండారి గోపమ్మ జనరల్ లను ప్రకటించారు మహబూబాబాద్ శాసన సభ్యులు డా"భూక్యా మురళి నాయక్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు,డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,జిల్లా నాయకులు బండారు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు

## అవగాహన కార్యక్రమం



మహబూబాబాద్, డిసెంబర్ 2, తరంగాలు: స్థానిక మండల పరిధిలోతెలంగాణ మోడల్ స్కూల్ నెల్లికుదురు లో ఆర్థిక అక్షరాస్యత పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు నవీన్ సాయి హాజరై తమ అమూల్యమైనటువంటి సూచనలు,సలహాలు విద్యార్థులకు బ్యాంకు కు సంబంధించిన సేవింగ్ ఖాతా తెరవడం ఖాతాను వినియోగించడం ఈమధ్య జరుగుతున్నటువంటి సైబర్ మోసాలను అరికట్టడంలో విద్యార్థుల యొక్క పాత్రను వివరించడం జరిగింది. ఈ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రిన్సిపల్ జి ఉపేందర్ రావు మరియు వాణిజ్య శాస్త్ర ఉపాధ్యాయులు తుమ్మ సతీష్ వివరించారు.విద్యార్థులకు వివిధ అంశాల పైన వ్యాసరచన బొమ్మలు గీయడం ఉపన్యసించడం బృంద కార్యకలాపాలు క్విజ్ పోటీలను నిర్వహించడం బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి గెలిపిద్దాం!

**మన గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందాం!!-బీసీలను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్**

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసి చివరకు 17 శాతం మాత్రమే ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 02,తరంగాలు : బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఈ సర్పంచ్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రామీణ ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వరంగల్ జిల్లాలో మెజారిటీ పంచాయతీలను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందని గంట రవికుమార్ పేర్కొన్నారు.సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మంగళవారం ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అర్షణపెల్లి శ్రీరాం భూపాల్ ( కన్నయ్య ) చే నామినేషన్ దాఖలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామాల అభివృద్ధి కేంద్ర నిధులతోనే సాధ్యమని, అందుకే వరంగల్ జిల్లా బిజెపి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. గ్రామ వార్డు మెంబర్ స్థాయి నుండి జెడ్పీటీసీ వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం నిధులను సక్రమంగా వినియోగించడం లేదని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు సూచించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు ప్రధాన హామీలను (మహాలక్ష్మి, రైతు భరోసా వంటివి) అమలు చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆరోపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ మాదిరిగానే అవినీతికి పాల్పడుతోందని, పారదర్శకత లేదని రవికుమార్ విమర్శించారు. ప్రభుత్వంలో మంత్రుల మధ్య, నాయకుల మధ్య తీవ్రమైన అంతర్గత విభేదాలు ఉన్నాయని, ఇది పాలనపై ప్రభావం చూపుతోందని బిజెపి ఎత్తిచూపింది. ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, వీటిపై ప్రత్యక్ష పోరాటాలకు సన్నద్ధమవుతున్నామని బిజెపి సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు జిల్లా అధ్యక్షులు నిర్దేశించారు. మొత్తంగా తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ ఒకదానితో ఒకటి కుమ్మక్కై తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని రవికుమార్ ఆరోపిస్తోంది. ఈ రెండు పార్టీల మోసాల వల్లే ప్రజలు ప్రత్యామ్నాయంగా బిజెపిని ఆదరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, గడల కుమార్, జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు

కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్.02, తరంగాలు:మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిలోయం ప్రార్థన మందిరం లో కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ పర్వదిన మాసంలో మండలంలోని పాస్టర్లు క్రైస్తవ సోదరులందరూ కలిసి ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఇట్టి వేడుకలలో ముఖ్య అతిథులుగా పెనూయేల్ బాప్టిస్ట్ చర్చ్ దైవజనులు పి విక్టర్ బాబు రాజు పాల్గొని క్రిస్మస్ సందేశం అందజేశారు.వారు మాట్లాడుతూ చంద్రమండలానికి వెళ్లి వచ్చిన జాన్ ఎర్లిన్ మానవుడు అంతరిక్షానికి వెళ్లి రావడం గొప్ప కాదు గాని అంతరిక్షమును సృష్టి చేసిన దేవుడు ఈ భూమి మీదకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారని గుర్తు చేశారు అన్నారు. ఏసుక్రీస్తు దేవుని స్వరూపము కలిగినవాడై దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మానవులను తమ పాపములనుండి విడిపించి రక్షించడానికి లోక రక్షకుడిగా కన్య మరియ గర్భమున దీనుడుగా ఈ లోకంలో నరావతారిగా పుట్టడమే క్రిస్మస్ అని అన్నారు. ఈ వేడుకలకు విచ్చేసిన బిషప్ మల్లెపాక తిమోతి,బిషప్ పిల్లి కుమారస్వామి,బిషప్ లివింగ్ వాటర్, రెవరెండ్ ఆర్ సామ్యూల్,దుర్గం సుధాకర్, అబ్రహం,క్రిస్మస్ కేకు కట్ చేసి పి విక్టర్ బాబు రాజ్ ఫెలోషిప్ పాస్టర్లు క్రిస్మస్ కేకును కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫెలోషిప్ అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్,కార్యదర్శి ఖాతా పిలిఫ్,ఉపాధ్యక్షులు వల్లందాస్ సుధాకర్,ట్రెజరర్ జల్లె ఇజ్రాయిల్,జాయింట్ సెక్రెటరీ సామ్యూల్ కిరణ్, పాస్టర్లు మారేపాక రత్నం, అప్పాల పేతురు,ఇఎస్ ప్రభుజీవన్,కెవి రూబెన్ పాల్, శ్రీధర్,కాలేపాక మహేందర్, ఇసంపల్లి పేతురు, మండలంలోని క్రైస్తవ సోదరులు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు క్రిస్మస్ గీతాలు ఆలపించారు, చిన్నారులు నృత్యాలను చేసి యేసుక్రీస్తును ఘనపరచారు.



## రేవా కోటేశ్వరరావు మరణం
# హిందూ సమాజానికి తీరని లోటు

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 02,తరంగాలు : ఆర్ఎస్ఎస్ సీనియర్ స్వయం సేవకుడు రేవా కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పరమర్శించారు.వన్నాల వెంకటరమణ గురువు రేవా కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు.గురువు మరణ వార్త తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ మంగళవారం వారి ఇంటికి వెళ్లి కోటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారులు డాక్టర్ నాగానంద్, కేశవ రావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు.ఈ సందర్బంగా వెంకటరమణ మాట్లాడుతూ 65 సంవత్సరాల పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విస్తరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత సేవాగణకుడు.ఎమర్జెన్సీ కాలంలో చేసిన పోరాటం, రామ జన్మభూమి ఉద్యమంలో కీలక భూమిక పోషించిన రేవా కోటేశ్వరరావు మరణం హిందూ సమాజానికి తీరని లోటు అని అన్నారు.ఈ సందర్భంగా వెంకట రమణ వారి కుమారులులతో తను విద్యార్థిగా ఉన్న శ్రీ గురుకులం, మహేశ్వరంలో రెవ కోటేశ్వరరావు అధ్యాపకుడిగా ఉన్న రోజులు గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, కాశీబుగ్గ మండల అధ్యక్షులు అపురూప రజనీష్ నేత , జిల్లా కోశాధికారి కుచన క్రాంతి, జిల్లా నాయకులు కోట సతీష్, తదితరులు ఉన్నారు.

# బోయినపల్లి ఏఎంసీలో ధాన్యం కొనుగోళ్ల

పరిశీలనబోయినపల్లి:గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపా లని ఇంచార్జి కలెక్టర్ తెలిపారుపోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపైఉండాధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండా లని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## పాదదర్శకత పాలన వాగ్దానంతో
# “నందిగామ సర్పంచ్ రేసులో ఇస్లావత్ రమేష్”



నల్లబెల్లి/ డిసెంబర్ 2 తరంగాలు:నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువ నాయకుడు ఇస్లావత్ రమేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన ఆయన గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన, తాగునీటి సౌకర్యాలు, రహదారుల మెరుగుదల వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని పనిచేస్తానని హామీ ఇచ్చారు.

నామినేషన్ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రమేష్‌కు అనుచరులు, యువత భారీగా అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగుల గాని సలేంద్ర నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు శ్రీధర్, గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వస్తున్న యువ నేత రమేష్‌కు స్థానిక ప్రజల్లో మంచి మద్దతు లభిస్తోందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.

# సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలి




హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 02,తరంగాలు :సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని డా. అనితా రెడ్డి అన్నారు.పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ , సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, హన్మకొండ లోని జిల్లా పరిషత్తు ఆవరణలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ ను సందర్శించి అందులో వయో వృద్ధులకోసం ఏర్పాటు చేసిన ఫిజియోథెరపీ క్లినిక్ మరియు లీగల్ ఎయిడ్ క్లినిక్ ఎలా నడుస్తుందో పరిశీలించి అడిగి తెలిసికున్నారు.ఎన్ని కేసులు , సలహాలు, సూచనల కోసం ఎంత మంది వచ్చారు, కౌన్సిలింగ్ కి ఎంత మంది వచ్చారు అన్న వివరాలు అడిగి తెలిసి కున్నారు, పరకాల ఆర్ డి వో డాక్టర్ నారాయణ ,డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి చక్కని ఆటవిడుపు డే కేర్ సెంటర్ అనిదానిలోని లైబ్రరీ ఆటవస్తువులు వినియోగించు కుంటే ఒంటరితనం దూరం అవుతుందని అన్నారు. అలాగే సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ లో అందిస్తున్న ఉచిత ఫిజియో థెరపీ మరియు ఉచిత న్యాయ సలహాల కేంద్రాన్ని వినియోగించుకోవాలని అన్నారు.వృద్ధులకు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు వరం అన్నారు,.జిల్లా లోని ట్రిబ్యునల్ కోర్టుకు వస్తున్న కేసులు పని చేస్తూన్న తీరును డాక్టర్ అనితా రెడ్డి వివరించారు. ఇక ముందు కూడా సీనియర్ సిటిజన్స్ కోసం మరింతగా పనిచేయాల్సిన విషయాల గురించి చర్చించుకోవడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు ద్వారా వృద్ధులకు మరిన్ని సేవలు అందిద్దాం అని, సీనియర్ సిటిజన్స్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహిద్దాం అని, అన్నీ డిపార్ట్మెంట్స్ కన్వర్జెన్సితో వయోవృద్ధుల కోసం పని చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ నారాయణ,డాక్టర్ ఉష, వాణి, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రసూతి వార్డులో పురుషులు ఉండడంపై ఆగ్రహం.**

**ఆస్పత్రిలో ఉన్న సీసీ కెమెరాలన్నీ పనిచేయాలని**

**సూపరింటిండెంట్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

నల్గొండ ఆర్సీ,డిసెంబర్ 2,తరంగాలు :ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం ఏంటని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ ను ప్రశ్నించారు. అలాగే వార్డులో ఉన్న వారందరినీ వెంటనే బయటికి పంపాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలోని ప్రసూతి వార్డు ,చిన్నపిల్లల వార్డు, ఐసీయూ తదితర వార్డులలో తనిఖీలు నిర్వహించారు. కాగా ప్రసూతి వార్డులో పురుషులు ఉండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే అందరిని బయటకు పంపించాలని, పురుషులను ప్రసూతి వార్డులోకి ఎందుకు అనుమతించారని డ్యూటీ డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, ఇదే విషయంపై జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరిండెంట్ పై సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు సహాయకులు ఎక్కువమంది ఉండడం వల్ల చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని ,అందువల్ల ఎక్కువ మంది ఉండకుండా, కేవలం ఒక్కరు మాత్రమే సహాయకులుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఆసుపత్రిలోని ప్రతి వార్డులో ఉన్న సీసీ కెమెరాలు, ఆరు బయట వాహనాలు నిలిపే చోట ఇతర ముఖ్యమైన స్థలాలలో ఉన్న సీసీ కెమెరాలను ఆమె తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు నిరంతరం పనిచేయాలని ,ముఖ్యంగా ప్రధాన గేటు వద్ద ఉన్న సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ప్రత్యేకించి ఆటోలు నిలిపే చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణకుమారి,డాక్టర్ వందన,డాక్టర్ నగేష్ , తదితరులు ఉన్నారు.







తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463



# టీబీ నియంత్రణ కు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ ప్రతినిధి, 2 డిసెంబర్, తరంగాలు: టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పట్టణ పరిధిలోని బోడగుట్ట, సోమిడి వడ్డేపల్లి, లష్కర్ సింగారం, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హసన్ పర్తి, కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1,98,000 ప్రభావిత గ్రూపులకు చెందిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించవలసి ఉండగా1,30,049 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. స్క్రీనింగ్ తక్కువగా నిర్వహించిన వడ్డేపల్లి, లష్కర్ సింగారం , కడిపికొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను ఇందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమం టీబీ ముక్త్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోటీబీ నియంత్రణ కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దానికి అనుగుణంగా స్క్రీనింగ్, ఎక్స్ రే, నాట్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను పరిశీలించి ప్రణాళిక ప్రకారం ఎక్కడైతే ఎక్స్ రే పరీక్షలు తక్కువగా నిర్వహించారో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ బాగానే చేస్తున్నప్పటికీ పట్టణ పరిధిలో మాత్రం చాలా తక్కువగా ఉందని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది, వనరులతో టిబి ముక్త్ భారత్ ,ఎన్సిడి, మాతా శిశు సంక్షేమంతో పాటు ఇతర అన్ని ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలను సాధించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య టీబీ ముక్త్ భారత్, గర్భిణీ స్త్రీల నమోదు , ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉన్న ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాలవారీగా సమీక్షించి కారణాలను తెలుసుకొని వాటిని అధిగమించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. 100 శాతం ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగడానికి ప్రోత్సహించిన ఆరుగురు ఆశాలను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో వి అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



### రైతులకు కేంద్రం
## మరింత మద్దతు అందించాలి



న్యూఢిల్లీ, డిసెంబర్ 02,తరంగాలు : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ సంబంధిత పథకాల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, కేంద్ర నిధుల వినియోగంపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. రైతుల సమస్యలను తాను పార్లమెంట్ వేదికగా నిరంతరం ప్రస్తావిస్తానని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం ఇచ్చారుకీలక పంటలకు ఎంఎస్పి %-% వరంగల్‌లో భారీ సేకర2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధరలలో సాధారణ వరి రూ. 2,369, మద్యస్థరకం పత్తి రూ. 7,710 క్వింటాల్‌కు నిర్ణయించబడినట్లు తెలిపారు. 2024%-%25లో వరంగల్ జిల్లాలో 2.95 లక్షల బేళ్ల పత్తి, 15.56 లక్షల టన్నుల వరి సేకరణ జరగడం రైతులకు నేరుగా ఆదాయ భద్రత కల్పించిందని పేర్కొన్నారు.

పీఎంకేఎస్వై కింద నీటిపారుదల పురోగతి

'పర్ డ్రాప్ మోర్ క్రాప్' పథకంతో దేశవ్యాప్తంగా 106.75 లక్షల హెక్టార్లలో సూక్ష్మ నీటిపారుదల అమలు చేయబడిందని, చిన్న రైతులకు 55శాతం వరకు సబ్సిడీ అందుతోందని తెలిపారు. ఎఐబీపీ కింద 2016 తర్వాత 70 ప్రాజెక్టులు పూర్తికాగా, 29.22 లక్షల హెక్టార్ల సాగు సామర్థ్యం పెరిగిందని తెలిపారు. హర్ ఖేత్ కో పాని ద్వారా 22.21 లక్షల హెక్టార్లలో కమాండ్ ఏరియా అభివృద్ధి జరిగిందన్నారు.

పీఎంఎఫ్బీఐ కింద భారీ బీమా క్లెయిమ్‌లు

2024%-%25 సంవత్సరంలో ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రూ. 12,256 కోట్ల పరిహారం రైతులకు అందించినట్లు, 622 లక్షల హెక్టార్ల వ్యవసాయ భూమి బీమా కవరేజిలో ఉండగా 1,514 లక్షల మంది రైతులు లబ్ధిపొందినట్లు మంత్రి ప్రస్తావించారు.

సేంద్రీయ వ్యవసాయానికి పీకేవీ వై తో మద్దతు

పరంపరాగత్ కృషి వికాస్ యోజన కింద ఇప్పటివరకు 16.90 లక్షల హెక్టార్లలో సేంద్రీయ సాగు ప్రోత్సహించబడిందని, 28.24 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారని, మూడు సంవత్సరాలకు హెక్టారుకు రూ. 31,500 సహాయం ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.

అయితే వరంగల్ ప్రాంతానికి అనుగుణంగా రైతులకు అందించే పథకాల అమలు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. రైతుల కోసం నా పోరాటం కొనసాగుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు

### తల్లి సమాధి
## వద్దే మూడు రోజులుగా

హైదరాబాద్: తెలంగాణలో జరిగిన ఒక తీవ్ర బాధాకరమైన సంఘటనలో నిరాశకు గురైన ఒక యువతివరుసగా మూడు రోజులుగా తన తల్లి సమాధి వద్ద నిద్రపోతోంది. ఆమె తన తల్లిని కోల్పోయిన దుఃఖాన్ని తట్టుకోలేకపోతున్నట్లు తెలిపింది. కరీంనగర్ జిల్లాలోని ఒక శ్మశానవాటికలో ఈ హృదయ విదారక దృశ్యం వెలుగులోకి వచ్చింది. తెలంగాణలోని స్థానిక నివాసితులు, ఆమె కుటుంబ సభ్యులలో రాత్రింబవళ్ళు కలిగించింది. స్థానిక మానవతావాదులు షీ టీమ్స్,మహిళా సంక్షేమ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషాదాన్ని తట్టుకుని నిలబడటానికి మహిళకు అవసరమైన రక్షణ, మానసిక మద్దతు, వైద్య సంరక్షణ అందించాలని కోరారు.

# ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

### -వివిధ రాష్ట్రాల సీఎంలకూ ఆహ్వానం

హైదరాబాద్, డిసెంబర్ 2 (విజయక్రాంతి) : ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు వేల మందికి పైగా ప్రముఖులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీలను కూడా ఆహ్వానించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందిఈ నేపథ్యంలోనే తెలంగాణ సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి వెళ్లారు. బుధవారం ప్రధాని మోదీతో పాటు పలువు రు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేతలను కలిసి గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించ నున్నారు. సమ్మిట్‌కు అన్ని రాష్ట్రాల సీఎంల ను ఆహ్వానించే బాధ్యతలను రాష్ట్ర మంత్రులకు సీఎం అప్పగించారుమంత్రులు స్వయంగా వెళ్లి.. ఆయా రాష్ట్రాల సీఎంలను కలిసి ఆహ్వానించనున్నారు. మం త్రులు ఆయా రాష్ట్రాలకు గురువారం (4వ తేదీ) వెళ్లి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన పత్రాలు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అందజేయనున్నారు. ఢిల్లీ సీఎంతో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లకు మన రాష్ట్ర ఎంపీలు ఆహ్వానం అందించనున్నారు. మంత్రులకు బాధ్యతలుజమ్మూ కాశ్మీర్, గుజరాత్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పంజాబ్, హరియాణా దామోదర్ రాజనర్సింహ, ఆంధ్రప్రదేశ్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,



కర్ణాటక, తమిళనాడు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తర ప్రదేశ్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజస్థాన్ పొన్నం ప్రభాకర్, ఛత్తీస్‌గఢ్ కొండ సురేఖ, పశ్చిమ బెంగాల్ సీతక్క, మధ్యప్రదేశ్ తుమ్మల నాగేశ్వరరావు, అస్సాం జూపల్లి కృష్ణారావు, బీహార్ వివేక్ వెంకటస్వామి, ఒడిషా వాకిటి శ్రీహరి, హిమాచల్‌ప్రదేశ్ అడ్లూరు లక్ష్మణ్‌కుమార్, మహారాష్ట్ర మహ్మద్ అజారుద్దీన్ తదితర మంత్రులు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించనున్నారు.

### ఇకపై రాజ్‌భవన్ కాదు.. లోక్‌భవన్




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వలసవాద కాలం నాటి పరిభాషకు దూరంగా ఉండే లక్ష్యంతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సును అనుసరించి, తెలంగాణ ప్రభుత్వం రాజ్ భవన్‌ను లోక్ భవన్‌గా పేరు మారుస్తూ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. అన్ని రాజ్ భవన్‌ను లోక్ భవన్‌గా మార్చాలని సోమవారం కేంద్రం ప్రభుత్వం సూచించిందినవంబర్ 25న హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, ఎనిమిది రాష్ట్రాలు ఇప్పటికే ఇలాంటి మార్పులను అమలు చేశాయి. తెలంగాణ ఇప్పుడు ఆ జాబితాలో చేరనుంది. వలస వారసత్వం కంటే ప్రజాస్వామ్య, స్వదేశీ విలువలను ప్రతిబింబించే పేర్లను స్వీకరించాలని హోం మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సూచించింది2024లో జరిగిన గవర్నర్ల సమావేశంలో ఈ ప్రతిపాదన ఉద్భవించింది. దీనిలో పాల్గొన్నవారు రాజ్ భవన్ అనే పదం వలసవాదానికి ప్రతీక అని, స్వతంత్ర భారతదేశం నైతికతతో ఇకపై ఏకీభవించలేదని సూచించారు. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం, ఉత్తరాఖండ్, త్రిపుర, గుజరాత్ మరియు ఒడిశా ఇప్పటికే ఈ మార్పులను అమలు చేశాయి. రాజ్ భవన్ పేరును లోక్ భవన్ గా మారుస్తూ తెలంగాణ గవర్నర్ కార్యాలయం తాజాగా అధికారిక ప్రకటన చేసింది.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ 2 డిసెంబర్, తరంగాలు: నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల నిర్మాణాలను 100 శాతం ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి ప్రకాష్ రావులతో కలిసి కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టవలసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మున్సిపల్, గృహ నిర్మాణ, మున్సిపల్ వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రతి లబ్ధిదారులు ప్రారంభించేలా మున్సిపల్, గృహ నిర్మాణ, మున్సిపల్ వార్డు అధికారులు సమన్వయంతో పని



చేయాలని తెలిపారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీకి 498 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు 391 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని, మిగిలిన 107 మంది లబ్ధిదారులు పనులు చేపట్టలేదని తెలిపారు. ఇందుకు గల కారణాలను తెలుసుకొని పనులు ప్రారంభించేందుకు మెప్మా క్రింద మహిళ సంఘాల నుండి రుణ సదుపాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి 458 ఇండ్లు మంజూరు కాగా ఇంకా 1505 ఇండ్లను ప్రారంభించలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ నెల 20వ తేదీలోగా పూర్తి అయిన ఇండ్లకు ప్రారంభోత్సవాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు ప్రారంభించని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి త్వరగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి. ఈ. వేణుగోపాల్, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## గేదెల చంద్రరావు ని పరామర్శించిన తిలక్



సంతబొమ్మాళి 2 డిసెంబర్, తరంగాలు: సంతబొమ్మాళి మండలం బృందావనం గ్రామానికి చెందిన నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు గేదెల చంద్రరావు ఇటీవల అనారోగ్యనికి గురవ్వగా అతనిని పరామర్శించిన టెక్కలి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్, మార్పు నాగభూషణం, చిన్ని జోగారావు యాదవ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ధర 99 అమ్మకం ధర 110 ఇది కూటమి ప్రభుత్వ నిర్వాకం : సత్తారు. వెంకటరమణ



టెక్కలి 2 డిసెంబర్, తరంగాలు:కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం పేద వాడుకి అందుబాటులో ఉండాలి అని ,99 రూపాయలు ధర పెట్టి అమ్మకాలు జరపాలి అని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ మద్యం షాప్ లో 10 రూపాయిలు ఎక్కువ తీసుకొని 110 రూపాయలు కి మద్యం అమ్మకాలు చేస్తున్నారు. మద్యం దుకాణం కి లక్ష రూపాయలు వసూలు చేసి ,షాప్ లో తాగడానికి అనుమతి ( పర్మిట్ రూమ్) ఇచ్చి ,వెను వెంటనే షాప్ బయట పోలీస్ లు ని పెట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి డబ్బులు వసూలు చేస్తుంది కూటమి ప్రభుత్వం. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ వేళ, పాల లేకుండా పెట్టి పేదలు మరియు సామాన్యలు నుంచి అధిక మొత్తంలో ఫైన్ రూపం లో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. సంపద సృష్టి అంటే ఇదేనేమో? ప్రతి గ్రామము లో విచ్చల విడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం అమ్మకాలు చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్టు వారుకి ప్రోత్సహిస్తున్నారు. దీని పైన కూటమి ప్రభుత్వం మరియు ఎక్సైజ్ అధికారులు వివరణ ఇవ్వాలి అని మాజీ నీటి పారుదల అధ్యక్షులు సత్తారు. వెంకటరమణ డిమాండ్ చేశారు.

### వివాహ వేడుకల్లో
## జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను



విజయనగరం 2 డిసెంబర్, తరంగాలు: విజయనగరం తోట పాలెం పరిణయ ఫంక్షన్ హాల్ యందు కీ.శే.పత్తిగుల కుమార్ కుమారుడు వివాహం మరియు వీటి అగ్రహారం జామి గురునాథ్ కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులును విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు మెగా మోడల్ టెస్ట్

కురుపాం 2 డిసెంబర్, తరంగాలు: కురుపాం నియోజకవర్గం మేరంగి జంక్షన్ తిరుమల సాయి హై స్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి ఆధ్వర్యంలో జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు మెగా మోడల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు శ్రీ తిరుమల సాయి హై స్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిఎం వలస మండలం మేరంగి సెంటర్ సమీపంలో గల శ్రీ తిరుమల సాయి హై స్కూల్ లో డిసెంబర్ 7వ తేదీన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు మెగా మోడల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10:00 నుంచి 12 గంటల వరకు ప్రత్యేక పరీక్ష జరుగుతుందన్నారు నవోదయ మోడల్ టెస్ట్ కి సంబంధించి తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో పరీక్ష జరుగుతుందన్నారు. నవోదయ మోడల్ టెస్ట్ లో జనరల్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాప్ త్రీ విద్యార్థులకు మొదటి బహుమతి మూడువేల రూపాయలు ద్వితీయ బహుమతి రెండు వేల రూపాయలు



తృతీయ బహుమతి వెయ్యి రూపాయలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే జనరల్ విభాగంలో ఐదుగురు విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆమె చెప్పారు ప్రభుత్వ పాఠశాల ల నుండి హాజరైన ఐదుగురు విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల నుండి హాజరైన ఐదుగురు విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారులు బహుమతులు అందజేస్తారని కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి తెలిపారు. మోడల్ టెస్ట్ కు హాజరు కావలసిన విద్యార్థులు ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసిందిగా ఆమె కోరారు 99 89 27 3672.9866 118298 ఆమెతోపాటు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగ స్థల కళాకారులకు జెడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను ప్రశంస



విజయనగరం 2 డిసెంబర్, తరంగాలు: రంగస్థల రారాజు ఆచంట వెంకట రత్నం నాయుడు దశమ వర్ధంతి సందర్భంగా అచంట ఆర్ట్స్ అకాడమి రావి నాంచారయ్యట్రస్ట్ వారి సంయుక్త నిర్వహణలో దుర్యోధన మయ సభ ఏక పాత్రాభినయ పోటీలు గుంటూరులో నిర్వహించారు. సుమారు 25 మంది ఈ పోటీలలో పాల్గొనగా మన విజయనగరం నకు చెందిన మండా రమేష్ పోటీలలో పాల్గొని ప్రధమ విజేతగా నిలిచారు. దీనికి దినవాహి మురళీధర్ దర్శకత్వం మరియు సంగీతం వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైసిపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేతుల మీదుగా మేమెంటోను స్వీకరించారు. శ్రీ హర్ష కళానికేతన్ విజయనగరంలో ఈ నెల 9వ తారీఖున జరుగబోవు శ్రీ ఆర్.టి నాయుడు ( తవిటినాయుడు ) 86 జయంతి సందర్భంగా మయసభ, శ్రీ కృష్ణ రాయబారం, సత్య హరిశ్చంద్రనాటకం (వారణాశి కాటి శీను ) వాల్ పోస్టర్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు విజయనగరం పుట్టినిల్లు వంటిదని వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కళారంగానికి విజయనగరంలో మంచి గుర్తింపు ఉందని దానిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్ష్యులు , నందీఅవార్డ్ గ్రహీత వంకాయల మారుతీ ప్రసాద్ , కంది త్రినాద్, కందుల గున్నేశ్వరరావు , జి.పి.రాజు , రెడ్డి తిరుపతిరావు , మండా రమేష్, ఎ.టు. జెడ్ రామారావు తదితర కళాకారులు పాల్గొన్నారు

### జివిఎంసి 3వ జోన్ లో
## ఈనెల 9న బహిరంగ వేలం



విశాఖపట్నం 2 డిసెంబర్, తరంగాలు:మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 3వ జోన్ (ఆశీలు మెట్ట) పరిధిలో ఖాళీగా వున్న షాపు రూములు, కమ్యూనిటీ హాల్ లకు డిసెంబరు 09న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడునని 3వ జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 3వ జోన్ పరిధిలో గల యం.వి.పి కాలనీ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.10, 11,12,13,14, 15%డ%16 లకు, డైమండ్ పార్క్ వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.08 , 09 లకు, జగ్గారావు బ్రిడ్జి వాణిజ్య సముదాయములో షాప్ రూమ్ నెం.06 నకు మరియు బి.టి.ఆర్ కాలనీ, రెల్లివీధి లో గల కమ్యూనిటీ హాల్ లకు 3 సంవత్సరముల కాలమునకు గుత్తలకు ఇచ్చుటకు గాను ఈనెల 9వ తారీఖున ఉదయం 11 గంటలకు జీవీఎంసీ జోన్-3 ఆశీలు మెట్ట జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని, ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు 3వ జోనల్ కమిషనర్ కార్యాలయం లోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు

## మాలధారణ భక్తులకు రగ్గులను పంపిణీ చేసిన పేరాడ తిలక్



సంతబొమ్మాళి 2 డిసెంబర్, తరంగాలు:సంతబొమ్మాళి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలో పాల్గొని, అనంతరం ఆంజనేయ స్వామి మాలధారణ భక్తులకు 60 రగ్గులను టెక్కలి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేరాడ తిలక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీపురం సర్పంచ్ మార్పు నాగభూషణం, మండల పరిశీలకులు చిన్ని జోగారావు యాదవ్, ఎంపీటీసీ సిమ్మ సోమేశ్వరరావు, రైతు సంఘము నాయకులు కొన్న శ్రీరాములు, వైస్సార్సీపీ నాయకులు బడ్డ రాజేష్, కళింగపట్నం నాగరాజు, రెయ్యి ఆదినారాయణ, పప్పు జగ్గారావు, మల్ల రాజు,కల్లూరి లింగమూర్తి, గోలిమి లక్ష్మణరావు, సాకిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల నెరవేరుస్తున్న అచ్చెన్న... రైతుల్లో ఆనందం...

**పథకం వస్తే సుమారు 3 వేలు ఎకరాలు సాగునీరు అందుతుంది ..**

సంతబొమ్మాళి 2 డిసెంబర్, తరంగాలు:ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం గరీబులుగెడ్డ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించేందుకు శివారు ప్రాంతాలకు సాగునీరు అందిస్తాని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. మంగళవారం ఎపిఎస్ఐడిసి, ఎస్ఈ, ఈఈ అధికారులు కి ఆదేశాలిచ్చి ఈరోజు బోరుబద్ర, గోదాలాం, మలగాం పంచాయతీల్లో పర్యటించి రైతులు తో కలసి పరిశీలించారు. నిన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతబొమ్మాళి మండలం బోరుభద్ర, కొల్లిపాడు, మలగాం పంచాయతీలలో పర్యటించిన సందర్భంగా ఆ ప్రాంత రైతులు మరొక్కసారి ఎత్తిపోతల పథకం కావాలని కోరడం తో అధికారులకు ఆదేశాలిచ్చి పథకం నిర్మాణానికి ఎంత నిధుల అవసరమో త్వరగా అంచనా వేసి అందజేయాలని అచ్చెన్నాయుడు ఆదేశాలిచ్చారు. రైతులు వచ్చే ఖరీఫ్ నాటికి



పనులు ప్రారంభయ్యేవిందంగా మంత్రి చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. అధికారులుతో పాటు మాజీ ఎంపీపీ చిదపాన ధర్మరాజునరెడ్డి, రాష్ట్ర ఐటీడీపీ అధికారప్రతినిధి అప్పిని వెంకటేష్, మాజీ సర్పంచలు, ధూపాన కృష్ణారావు, బుచ్చ మురళీకృష్ణ, కూస భాస్కరరావు, ముద్దపు రమణమూర్తి, సవరయ్య, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

### పిఎసిఎస్ అధ్యక్షులుగా బాధ్యతలు
## స్వీకరించిన కూచెట్టి కాంతారావు...



సంతబొమ్మాళి డెక్కన్ న్యూస్ :సంతబొమ్మాళి మండల ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ( పిఏసిఎస్ ) అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన కూచెట్టి కాంతారావు ని మండల తెలుగు యువత కమిటి మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారుఅతని నాయకత్వంలో పిఏసిఎస్ మరింత పారదర్శకతతో ప్రజలకు చేరువగా పనిచేయాలని కోరు కున్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండలం తెలు గుయువత అధ్యక్షుడు కూచెట్టి భానుప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఎన్ని గౌరునాయుడు, ఉపాధ్యక్షులు సూరాడ రాయుడు, సార లక్ష్మ ణరావు, కార్యదర్శులు చింతాడ భీమారావు, ధర్మాన అచ్చుతరావు, బై తులసీదాసు, ధీర్ఘాశి జయరాం మరియు కింజరాపు యువ దళం అధ్యక్షుడు డొక్కరి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు

### తగరపువలస ప్రభుత్వ
## డిగ్రీ కళాశాలలో వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే



తగరపువలస 2 డిసెంబర్, తరంగాలు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళ వారం వరల్డ్ కంప్యూటర్ లిటరసీ డే కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా" పి.శ్రీవాణి మాట్లాడుతూ నేటి డిజి టల్ యుగంలో కంప్యూటర్ జ్ఞానం ప్రతి విద్యార్థికి పౌరునికి అవసరమ ని కంప్యూటర్ లిటరీసి ఉన్నవారికి ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటా యని వేగంగా నేర్చుకునే శక్తి ప్రపంచంతో అనుసంధానం పెరుగు తుంది విద్యా ర్థులు అందరూ కంప్యూటర్ బాధ్యతతో ఉపయో గించడం ఆన్లైన్ భద్రత పాటించడం మరియు డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం, ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని మన టెక్నాలజీని క్రియేటివిటీని పెంపొందించు కోవడంతో పాటు బాధ్యతగా ఉప యోగించుకోవడానికి సంకల్పించు కుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఫ్యాకల్టీ ఆర్. రజిని మాట్లాడుతూ కంప్యూటర్ విద్యా ప్రాముఖ్యతను అందరికీ చేరవేయడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని మరియు ప్రతి రంగంలో ఉదాహరణకు విద్యా, బ్యాంకింగ్, ఆరోగ్యం , రీసెర్చ్ , కమ్యూనికేషన్, మొదలగు ప్రతి రంగంలో కంప్యూటర్ కీలక పాత్ర పోషిస్తుందని సూచించారు. కార్యక్రమం చివరిలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, చార్టు ప్రదర్శించారు. ఆన్లైన్ క్విజ్ లో కళాశాల సిబ్బంది విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులను ప్రిన్సిపల్ అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు

## ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంఈఓ లు



జలుమూరు 2 డిసెంబర్, తరంగాలు:జలుమూరు మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే క్రికెట్ పోటీలను ఎంఈఓ లు బమ్మిడి మాధవరావు,ప్రసాదరావు, జలుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ పోటీలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన జట్లను డివిజన్ స్థాయి కి ఎంపిక అవుతాయని తెలియజేశారు. ఈ పోటీలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అనారోగ్య కారణంగా వైజాగ్ లో ఉన్న వ్యక్తికి పెన్షన్ అందజేత



పొందూరు 2 డిసెంబర్, తరంగాలు: పొందూరు మండలం గోకర్నపల్లి గ్రామా నికి చెందిన దుప్పల లక్ష్మీనరసమ్మకు అనారోగ్య కారణంగా గత మూడు నెలలు గా వైజాగ్ లో ఉంటుంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది వైజాగ్ వెళ్లి లక్ష్మి నరసమ్మ కు మూడు నెలల ల పెన్షన్ మొత్తం రూ 12000 పన్నెం డు వేలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, పెనుబర్తి నీటి సంఘం ప్రెసిడెంట్ గురుగుబెల్లి రామారావు, గోకర్నపల్లి మాజీ ఉప సర్పంచ్ అన్నెపు భాస్కరరావు, టీడీపీ సీనియర్ నాయకులు సీపాన వెంకటరణా రావు, ఎనర్జీ అసిస్టెంట్ సీపాన ఆసిరినాయుడు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముద్దాయిలకు జరిమానా విధించిన కోర్టు

మెలియాపుట్టి 2 డిసెంబర్, తరంగాలు: మెలియాపుట్టి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులపై మెలియాపుట్టి పోలీసులు కేసులు నమోదు చేశారు. టెక్కలి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ యు.మాధురి సోమవారం తీర్పు వెలువరించారు. కోర్టు విచారణ అనంతరం ఇద్దరి ముద్దాయిలకు 10000 చొప్పున జరిమానా విధించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఏడుగురికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా మెలియాపుట్టి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. రమేష్ బాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, మద్యం సేవించి నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తున్న



నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలను అరికట్టేందుకు మెలియాపుట్టి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని తెలిపారు. అలాగే ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని మెలియాపుట్టి సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ బాబు హెచ్చరించారు.

## మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రాప్తికే మహిళా రుణాలు రీజనల్ మేనేజర్ అనంతరావు



బూర్జ 2 డిసెంబర్, తరంగాలు:మహిళా స్వయం శక్తి సంఘాలకు మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రాప్తికే ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు రుణాలను మంజూరు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎల్.అనంతరావు తెలిపారు. మంగళవారం స్థానిక గ్రామీణ బ్యాంకు మేనేజర్ జనార్ధన్ ఆధ్వర్యంలో వెలుగు సిబ్బందితో నిర్వహించిన కన్వర్జెన్స్ మీటింగులో పాల్గొని మాట్లాడారు. వెలుగు ఏపిఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులను బ్యాంకుల చుట్టూ తిప్పకుండా గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం జరుగుతున్న గ్రామ సంఘం సమావేశాల దగ్గర పొదుపులు అప్పులు కట్టించుకొని సీఎస్పీల ద్వారా రసీదులు ఇచ్చే విధానం మెరుగుపరచాలన్నారు. ఇంటర్నల్ లెండింగ్ మరియు ఫిక్స్డ్ డిపాజిట్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బ్యాంకులో అప్పు కట్టిన సంఘాలకు పాస్ బుక్కు ప్రింటింగ్ లేకపోవడం వల్ల కొన్ని సంఘాలలో సమస్యలు వస్తున్నట్లు రీజనల్ మేనేజర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. హరిపురం బ్యాంక్ మేనేజర్ ఉమా శంకర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు ఎం.సీ.పీ. ప్రకారం లింకేజీలతోపాటు ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైజెస్ లో భాగంగా లక్పతి దీదీ లకు వ్యక్తిగత రుణాలు కూడా మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డస్క్ ఆఫీసర్ మిదునేష్ తోపాటు బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు, లీగల్ కోఆర్డినేటర్ తారక మోహన్, వెలుగు క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ.లు పాల్గొన్నారు.

## మార్పు కోసం మహిళల ముందడుగు ఏపి.ఎం పైడి కూర్మారావు



బూర్జ 2 డిసెంబర్, తరంగాలు: వికసిత గ్రామీణ భారత్ దిశగా సమ్మిళిత వృద్ధికి ,ఆర్థిక సాధికారతకు మహిళలే ముందడుగు వేస్తూ, గ్రామాలలో మహిళా సంఘాలకు జెండర్ ఆధారిత వివ క్షకు వ్యతిరేకంగా క్రియాశీల అవగాహన కల్పించాలని వెలుగు జి ల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు పిలుపునిచ్చారు. మంగళవారం మందస ప్రధాన కేంద్రంలో గల సచివాలయ ఆవరణలో జండర్ ర్యాలీ చేపట్టి అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న హ్యూమన్ డెవలప్మెంట్ యాక్టివిటీస్ లో భాగంగా మహిళా సంఘాల సభ్యులు పూర్తి అవగాహనతో హింసకు తావులేని కుటుంబాలు మరియు జండర్ ఈక్విటీ సమా జం దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు రమణమ్మ, శారద సైలజ ల తోపాటు అందరూ క్లస్టర్ కోఆర్డినేటర్లు, వి.వో.ఏ.లు, గ్రామ సంఘం ప్రతినిధులు

## మాక్ అసెంబ్లీలో మెరిసిన జర్జన ప్రవీణ్‌ను అభినందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



హిరమండలం 2 డిసెంబర్, తరంగాలు: విద్యార్థుల సృజనాత్మకతకు వేదికైన మాక్ అసెంబ్లీ ప్రతిభావంతుడు జర్జన ప్రవీణ్‌కు ఎమ్మెల్యే ఎంజీఆర్ మంగళవారం ప్రత్యేక సత్కారం చేసి అభినందించారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో నిర్వహించిన విద్యార్థుల మాక్ అసెంబ్లీలో పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం గులుమూరు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హై స్కూలు 9వ తరగతి విద్యార్థి జర్జన ప్రవీ ణ్ కుమార్ రాష్ట్ర స్థాయి ఎంపికలో చోటు దక్కించుకుని ప్రత్యే కంగా మెరిశాడు, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే కాకుండా, వారి భవిష్యత్తుకు దారిదీ పాలుగా నిలుస్తాయని చెప్పారు. పిల్లల సృజనాత్మకతను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం చేపడుతున్న మంచి చర్యల్లో మాక్ అసెంబ్లీ ఒక మైలురాయిగా నిలుస్తుందని పద్దారు. జర్జన ప్రవీణ్ మరింత ఎత్తులకు ఎదగాలని ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు రాంబాబు, దాలయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, స్థానిక

## కుక్కల దాడిలో 42 గొర్రెలు మృతి



పొందూరు2 డిసెంబర్, తరంగాలు:పొందూరు మండలం కొంచాడ గ్రామంలో కురమాన రమణ అనే వెక్తికి సంబంధించి గొర్రెలపై కుక్కలు దాడిచేయడం వల్ల సుమారు 42 గొర్రెలు మృతి చెందాయి బాదితుడు మీడియా కి ఇచ్చిన వివరాలు ప్రకారం ఎప్పటి లాగే పురి పాకలో గొర్రెలు వేసి తడకలు కట్టానని గడ్డికి వెళ్లి వచ్చేసరికి కుక్కల గుంపు అందులోకి దూరి గొర్రెల్ని కొరికి సంపేసాయని అన్నారు. ప్రభుత్వం నన్ను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్లగతి ఇంతేనా..?



మహబూబాబాద్, 2 డిసెంబర్, తరంగాలు: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదు రు, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల పరిధిలో భారీ వర్షాలకు దెబ్బతిన్న రహదారు లకు మరమ్మతులు నిర్వహించకుండా వదిలేశారని, దీనితో ఆయా మార్గాల్లో ప్రయా ణం ప్రమాదకరంగా మారిందని ప్రజలు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇనుగుర్తి నుండి చిన్న ముప్పారం వెళ్లే మార్గంలో పలుచోట్ల వరదలకు రోడ్డు పూర్తిగా సగానికి పైగా కొట్టుకుపోయిందిఅలాగే నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి, శ్రీరామగిరి, వెంకటాపూర్, రాజుల కొత్తపల్లి, తారా సింగ్ భావి తండా, లాలు తండా మార్గాల్లో పలుచోట్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయింది. దెబ్బతిన్న రోడ్లకు కనీసం మట్టి పోసి గోతులను కూడా తాత్కాలిక మరమ్మత్తులు చేయకపోవడంతో రోడ్లు ఇరుకుగా మారి ప్రయాణానికి సంకటంగా మారాయి. ఆయా మార్గాలు మండల గ్రామస్థాయి నుండి జిల్లాకు రాకపోకలు సాగించేందుకు ప్రజలు వినియోగిస్తున్నారువాహనాల రాకపోకలకు దెబ్బతిన్న చోట తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రిపూ ట మరింత ప్రమాదకరంగా మారి, చాలాసార్లు ప్రమాదాలు చోటుచేసుకుం టున్నా యని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టకపోవడంతో అక్టోబర్ చివరి వారంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్లు మరింత అద్వానంగా మారిపోయాయని, కనీస రవాణా సౌకర్యం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న గ్రామీణ ప్రాంత రహదారులకు మరమ్మతులు నిర్వహించి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.ప్రమాదం జరిగితేనే స్పందిస్తాంభారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టడం లేదు. మళ్లీ కురిసిన వర్షానికి గతంలో దెబ్బతిన్న రోడ్లు మరింత దెబ్బతిన్నాయి. వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారాయి. రాత్రిపూట పరిస్థితి అద్వానంగా ఉంది. ప్రమాదాలు జరిగి

# పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలి



ఆనందపురం 2 డిసెంబర్, తరంగాలు: ప్రపంచ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం ఆనందపురం జోనల్ ఆఫీసు నందు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ కాలుష్య నియంత్రణతో పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. అందరూ విరివిగా మొక్కలు నాటాలన్నారు ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని అరికట్టాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని భావితరాలకు భరోసా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ సలహాదారులు కోన ప్రకాష్, మండల ఆర్ఎంపీ అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్ రెడ్డి, గొట్టుముక్కల రఘు, పాస్టర్ అసోసియేషన్ సభ్యులు బొత్స డేవిడ్ రాజు, ఇర్మియ మరియు ఆఫీస్ సిబ్బంది సరస్వతి తదితరులు పాల్గొన్నా

## అమరావతిలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాయకత్వ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస 2 డిసెంబర్, తరంగాలు: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ మండలాల టిడిపి పార్టీ అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న నాయకత్వ శిక్షణ కార్యక్రమానికి ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ బలోపేతం, నాయకత్వ లక్షణాల అభివృద్ధి, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాల విస్తరణపై పాల్గొన్న మండల అధ్యక్షులకు విలువైన సూచనలు అందించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లే విధానంపై కూడా ఆయన ప్రత్యేక శిక్షణను అందించారు. తన రాజకీయ అనుభవాలను పాఠాల రూపంలో వివరించిన ఆయన బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి నాయకుడి బాధ్యతను స్పష్టంగా వివరించారు. ప్రజలతో నిత్యం అనుసంధానం, సమస్యలపై వేగవంతమైన స్పందన, పార్టీ సిద్ధాంతాల ప్రచారంఈ అంశాలు సంస్థ బలోపేతానికి కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## తాళ్లవలసలో డయేరియా కేసులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పర్యవేక్షణ



సంతబొమ్మాళి 2 డిసెంబర్, తరంగాలు:శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలసలో వెలుగులోకి వచ్చిన డయేరియా కేసులను రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైద్య%-%ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో కలిసి గ్రామాన్ని మంత్రి సందర్శించారు. ప్రభావిత రోగుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా మంత్రి అచ్చెన్నాయుడు అడిగి తెలుసుకున్నారు. అత్యవసర వైద్య సేవలు, సురక్షిత తాగునీటి ఏర్పాటుపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు "ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండే వరకు ప్రభుత్వం అందుబాటులోనే ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా...



రణస్థలం 2 డిసెంబర్, తరంగాలు:లావేరు మండలం గుమడాం పంచాయతీ గుమడాం గ్రామంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అమౌంట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ ఎచ్చెర్ల నియోజకవర్గం టీడీపి నాయకులు, లావేరు మండల టీడీపి అధ్యక్షులు ముప్పిడి సురేష్ , గుమడాం పంచాయతీ కూటమి సీనియర్ నాయకులు మజ్జి రామమూర్తి ,టీడీపి సీనియర్ నాయకులు గొర్లె శ్రీనివాసరావు ,ముల్లు సాయి, లావేరు ఎమ్మార్వో ,ఎంపీడీఓ గారు,స్థానిక కూటమి నాయకులు మజ్జి సత్యం, ముప్పిడి వెంకటేశ్వర్లు, ముప్పిడి దుర్గారావు, నాగం వెంకటరావు, యాలాల గోవింద, ఉంగరాల గోవింద, గంధవరపు సూర్యారావు, యాలాల ప్రసాదరావు, గుండు అప్పారావు, జగ్గరోతు బంగారినాయుడు, వాళ్లే రమణ, గులివెందల రామునాయుడు, కెల్ల సత్యం, గులివెందల తవిటినాయుడు, దుర్గాసి రాంబాబు,నాగం ముఖలింగం,పల్లంటి అప్పారావు, గుండు ఆదినారాయణ, గుండు చిన్నారావు,చెట్టిపల్లి సత్యం,డీలర్ వంశీ, ముప్పిడి సూర్యనారాయణ, గంగుల నీలకంఠం,యాలాల పెద గోవింద, పల్లంటి అప్పారావు, ఉంగరాల గాంధీ,నాగం సింహాచలం,యాలాల రాము లక్ష్మణ బ్రదర్స్,గొర్సిపూడి లక్ష్మణరావు,పిసిని రామునాయుడు,గొర్లె భువనేశ్,జగ్గరోతు రమణ,జగ్గరోతు నచ్చయ్యగారి అప్పలనాయుడు,జగ్గరోతు రామస్వామి,గొర్లె జోగినాయుడు,జగ్గరోతు రాంబాబు,గొర్లె రామస్వామి,జగ్గరోతు అప్పలనాయుడు,ఇజ్జురోతు బ్రహ్మ,బోనెల జట్లారావు, అదపాక ధర్మారావు,మీసాల రమణ,వండానా మోహన్,జగ్గరోతు నారాయణరావు,జగ్గరోతు సింహాచలం,జగ్గరోతు దుర్గా ప్రసాద్,ఇప్పిలి జగదీష్,కెల్ల గోపాల్,జగ్గరోతు నారాయణరావు,మజ్జి లక్ష్మణరావు,పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,వీర్వో శ్రీను,వెల్ఫేర్ అసిస్టెంట్ రామకృష్ణ,డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్,ఫీల్డ్ అసిస్టెంట్ రామసత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ షణ్ముఖరావు



సారవకోట 2 డిసెంబర్, తరంగాలు: శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం సారవకోట మండలం వాండ్రాయి పంచాయతీ వాండ్రాయి సచివాలయం పరిధిలో బెజ్జి గ్రామానికి చెందిన మూల లక్ష్మి అనారోగ్య కారణంగా టెక్కలి మండలం లింగాలవలస గ్రామంలో తన కుమార్తె ఇంట్లో ఉండడం వలన ఈ నెల పెన్షన్ డబ్బులను లింగాలవలస గ్రామంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ షణ్ముఖరావు ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాండ్రాయి సచివాలయం సిబ్బంది అలాగే మూల లక్ష్మి

### బాబు పాలనలో
## పెన్షన్ వ్యవస్థకు తిలోదకాలు..!

**బింగి హరికిరణ్ రెడ్డి**



ఆనందపురం 2 డిసెంబర్, తరంగాలు:రాష్ట్రంలో పెన్షన్ వ్యవస్థపై పెద్ద గందరగోళం కొనసాగుతోందని కొత్త పెన్షన్లు దేవుడెరుగు, ఇప్పటికే ఉన్నవే దాదాపు 5 లక్షల వరకు తగ్గిపోయాయని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి బింగి హరి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ఏడాదిన్నర నుంచి దాదాపు 2.5 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయని అర్హత ఉన్నా, దరఖాస్తు చేసుకునే అవకాశం లేక మరో 3 లక్షల మందికి పైగా ఎదురు చూస్తున్నారన్నారురీవెరిఫికేషన్ పేరుతో లక్ష దివ్యాంగుల పెన్షన్లు ప్రమాదంలో ఉన్నాయనే ఆందోళన కొనసాగుతోం దన్నారు. వలంటీర్ వ్యవస్థలో ఇంటివద్దే పెన్షన్లు అందుతూ వృద్ధుల ఆత్మగౌరవం కాపాడబడిన విధానం ఇప్పుడు రద్దయి రోడ్డుపై లైన్లో నిలబడి తీసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. పింఛన్ల పంపిణీని పార్టీ ఈవెంట్‌లా మార్చి స్వీయ ప్రచార వేదికగా ఉపయోగించుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయన్నారు ఎండా వానా లెక్కచేయకుండా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పిన హామీ కూడా బాబు సర్కారులో పక్కన పడినట్టే కనిపిస్తోందని అభిప్రాయ పడ్డారు. మరోవైపు, గత ప్రభుత్వ కాలంలో 5 ఏళ్లలో 29.51 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేసి,"అర్హులందరికీ మేలు" అనే లక్ష్యంతో సేవలు అందించాయని వైఎస్ జగన్ ప్రభుత్వం చెబుతోందని తన ప్రకటనలో బింగి హరి కిరణ్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎం.అవలింగి లో ఉచిత కంటి వైద్య శిబిరం



హిరమండలం2 డిసెంబర్, తరంగాలు: మండలం ఎం.అవలింగి లో ఎంపీటీసీ కరణం ప్రియాంక, తన అన్న కరణం వెంకటేష్ సహకారంతో మంగళవారం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచి త కంటి వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇద్దరు నేతలు ముందుండి పర్యవేక్షించడంతో శిబిరం పెద్ద ఎత్తున విజయవంతమైంది.ఈ సందర్భంగా సుమారు 25 మంది రోగులను కంటి శస్త్రచికిత్స కోసం శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రి పంపించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు వైద్య సిబ్బంది ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

### గోకర్ణపురం ఇంజనీరింగ్
## అసిస్టెంట్ మృతి చాలా బాధాకరం



మెలియాపుట్టి 2 డిసెంబర్, తరంగాలు:మెలియాపుట్టి మండలంలోని గోకర్ణ పురం గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా గుంట రాజు విధులు నిర్వర్తిస్తూ నాలుగు రోజుల క్రితం శబరిమల యాత్ర ముగించుకొని తిరిగి వస్తున్న తరుణంలో రామేశ్వరం వద్ద జరిగిన ప్రమాదంలో అయ్యప్పస్వాముల బృందంలోని ఇరువురు వెంటనే మృతి చెందగా సోమవారం నాడు మధ్యాహ్నం రాజు మృతి చెందినారనే వార్త విని మా గోకర్ణపురం పంచాయతీ గ్రామ ప్రజలందరూ శోకసంద్రంలో మునిగిపోయారు. కావున తన మృతి పట్ల ప్రతి ఒక్కరూ తీవ్ర భావోద్వేగంతో మంగళవారం నాడు సచివాలయంలో సంతాప సభను నిర్వహించడం జరిగింది. ఆ సమావేశంలో ప్రతి ఒక్కరూ తన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటించి, తన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మరియు కుటుంబ సభ్యులు యావన్మందికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సేనాపతి రవికుమార్ నేతృత్వంలో ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించడం జరిగిందని, స్వర్గస్తుడైన రాజు వ్యక్తిత్వాన్ని మరియు తను అందించిన విశేషసేవలను ప్రతి ఒక్కరూ మననం చేసుకుంటూ తీవ్ర బాగోద్వేగం చెందారు. వీఆర్వో,వెల్ఫేర్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్ లతోపాటు పీహెచ్సీ వైద్య సిబ్బంది, గోకర్ణపురం, చిన్నహంస ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్, గోకర్ణపురం గ్రామ పెద్దలు, పురజనులు, పెద్దఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారని భాజపా మండల ప్రెసిడెంట్ కరజాడ రవి మాస్టర్ తెలిపారు.

## అఖండ బ్రేక్ ఈవెన్ నెంబర్..

# నిర్మాతలు ఏమన్నారంటే?



నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదునందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. డిసెంబర్ 5న ఈ సినిమా రిలీజ్ కానుండటంతో ఇండస్ట్రీలో ఒకటే చర్చ నడుస్తోంది. అయితే, సినిమా కంటెంట్ కంటే ఎక్కువగా ఈ మధ్య సోషల్ మీడియాలో కలెక్షన్స్, ప్రీ రిలీజ్ బిజినెస్ నంబర్ల గోల ఎక్కువైపోయింది. ఈ సినిమా బ్రేక్ ఈవెన్ అవ్వాలంటే 200 కోట్లు రావాలి, 250 కోట్లు రావాలి అంటూ ఎవరికి నచ్చిన ఫిగర్స్ వాళ్లు ట్విట్టర్‌లో రాసేస్తున్నారుదీనిపై లేటెస్ట్ గా ఒక ఇంటర్వ్యూలో నిర్మాత రామ్ ఆచంట చాలా ఘాటుగా స్పందించారు. నిర్మాతలు రామ్ ఆచంట, గోపీ ఆచంట మాట్లాడుతూ సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ నంబర్ల ప్రచారంపై అసహనం వ్యక్తం చేశారు. బయట వినిపిస్తున్న లెక్కలన్నీ పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. సోషల్ మీడియాలో, ముఖ్యంగా ట్విట్టర్‌లో ఉండే చాలామందికి సినిమా బిజినెస్ గురించి కనీస అవగాహన ఉండదని ఆయన అన్నారు. ఎవరో ఏదో చెప్పిన దాన్ని పట్టుకుని, దాన్ని వైరల్ చేయడం తప్ప అందులో నిజం ఉండదని స్పష్టం చేశారురామ్ ఆచంట మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో బాక్సాఫీస్ లెక్కలు రాసేవారికి అసలు గ్రాస్ అంటే ఏంటి? నెట్ అంటే ఏంటి? షేర్ అంటే ఏంటి? అనే బేసిక్ విషయాలు కూడా తెలియవని అన్నారు. ఈ మూడింటి మధ్య చాలా తేడా ఉంటుందని, కానీ సోషల్ మీడియా ట్రాకర్లు మాత్రం అవేమీ పట్టించుకోకుండా తమకు నచ్చిన నంబర్లు వేసేసుకుంటారని అన్నారు. "మా హీరో సినిమా ఇంత చేసింది, మా హీరో సినిమా అంత కలెక్ట్ చేసింది" అని రాసుకుని వాళ్లకు వాళ్లే ఆనందపడుతుంటారు తప్ప, గ్రౌండ్ లెవల్‌లో జరిగే బిజినెస్ వేరు అని ఆయన క్లారిటీ ఇచ్చారసినిమా బిజినెస్ ఎలా జరుగుతుందో కూడా ఆయన వివరించారు. నిర్మాతలుగా తాము సినిమాను డిస్ట్రిబ్యూటర్లకు అమ్ముతామని, ఆ తర్వాత డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్లకు (థియేటర్ ఓనర్స్) ఇస్తారని చెప్పారు. ఈ క్రమంలో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల మధ్య అడ్వాన్సులు, ఎంజీలు హైర్ పద్ధతుల్లో లావాదేవీలు జరుగుతాయని అన్నారు. ఇవన్నీ వాళ్ల అంతర్గత విషయాలని, ఈ లెక్కలు బయటవాళ్లకు తెలిసే అవకాశమే లేదని స్పష్టం చేశారు. చాలా తక్కువ మందికి మాత్రమే అసలు నిజాలు తెలుస్తాయని అన్నారు.సోషల్ మీడియాలో వచ్చే ఈ భారీ నంబర్ల వల్ల నిర్మాతలుగా మీపై ఏమైనా ఒత్తిడి పడుతుందా? అని యాంకర్ అడిగిన ప్రశ్నకు ఆయన చాలా కూల్‌గా సమాధానం ఇచ్చారు. ఆ నంబర్స్ అన్నీ తప్పు అని తమకు తెలుసు కాబట్టి, తమకు ఎలాంటి ప్రెజర్ లేదని అన్నారు. అనవసరంగా హైప్ క్రియేట్ చేసి, లేనిపోని అంచనాలు పెంచడం వల్ల.. ఆ అంకెలు రాసేవాళ్లే టెన్షన్ పడాలి తప్ప, నిర్మాతలు కాదని చెప్పారు. తాము ఒక రేటు అనుకుంటామని, దానికి తగ్గట్టుగా బిజినెస్ చేసుకుంటామని, బయట జరిగే ప్రచారంతో తమకు సంబంధం లేదని తేల్చి చెప్పారు.



# పెళ్లి తర్వాతా రకుల్ కెరీర్ ఏం మార్లేదు!

రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు సినిమాలకు దూరమై నాలుగేళ్లవుతుంది. కొండపొలం%-% తర్వాత అమ్మడు పూర్తిగా హిందీకే పరిమితమైంది. అక్కడ అవకాశాలకు కొదవలేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రయాణం సాగిస్తుంది. హిట్లు కంటే ఫ్లాపు లే ఎక్కువ కనిపిస్తున్నాయి. మరి నటిగానైనా మార్క్ వేసిందా? అంటే! ఆ రేంజ్ పెర్ఫార్మెన్స్ ఏ సినిమాలోనూ ఇవ్వలేదు. ఖాళీ లేకుండా సినిమాలు చేస్తుందనే మాట తప్ప? అంతకు మించి ఇప్పటి వరకూ హిందీలో రకుల్ సాధించింది ఏం లేదుసక్సెస్ కు ఆమడ దూరంలోగత ఏడాది ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. నిర్మాత జాగీభగ్నానీ తో ప్రేమ బంధానికి ఫుల్ స్టాప్ పెట్టి స్టాప్ పెట్టి ఓ ఇంటిదైంది. సాధారణంగా వివాహమైతే జీవితంలో కొత్తగా మార్పులొస్తాయంటారు. కెరీర్ మరింత గొప్పగా మారుతుందని అంటారు. కానీ రకుల్ విషయంలో అలాంటి అద్భుతాలేవి జరగలేదు. కేవలం ఛాన్సులు అందుకోవడం వరకే పరిమితమైంది తప్ప! సక్సెస్ కు మాత్రం ఇంకా దూరంలోనే ఉంది. 2026 ఫిబ్రవరికి రకుల్ కి పెళ్లై రెండేళ్లు పూర్తవుతుంది. మరి ఈ శుభ సందర్భంలో కొత్త మార్పు ఏదైనా చోటు చేసుకుంటుందేమో చూడాలిఆ సినిమా రిలీజ్ లేనట్లేనాకానీ రకుల్ ప్రీత్ సింగ్ ఏడాది గ్రాఫ్ చూస్తే అవకాశాల పరంగానూ బాగా డౌన్ లో కనిపిస్తుంది. ఈ ఏడాది అమ్మడు కేవలం రెండు సినిమాల్లోనే నటించింది. %-%మేరీ హాస్బెండ్ కీ బివీ%-% అనే చిత్రంలో నటించింది. అలాగే దేదే ప్యార్ దే 2 లోనూ నటించింది. ఈరెండు ఇప్పటికే రిలీజ్ అయ్యాయి. కానీ వాటి ఫలితాలు నిరాశపరిచాయి. %-%ఇండియన్ 3%-% లోనూ నటించింది. కానీ ఆ సినిమా ఇంత వరకూ రిలీజ్ కు నోచుకోలేదు. వాస్తవానికి ఏడాది ఆరంభంలోనే రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది గానీ కొత్త ఏడాది వస్తున్నా? రిలీజ్ అవ్వలేదు2026 లో రకుల్ జోరు తగ్గేనా?దీంతో రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు మొదలయ్యాయి. దర్శకుడు శంకర్ వరుస పరాజయాల్లో ఉన్న నేపథ్యంలో రిలీజ్ చేస్తే సక్సెస్ అవుతుందా? లేదా? అన్న ఆందోళన కూడా నిర్మాతల్ని వెంటాడుతుంది. దీంతో సినిమా ల్యాబ్ కే పరిమితమైంది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఉంది ఒకే ఒక్క చిత్రం. అదే %-%పతీ పత్నీ ఔర్ వాహ్ దూ%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా నత్త నడకన జరుగుతోంది. అన్ని పనులు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మరి కొత్త ప్రాజెక్ట్ ల సంగతేంటి? అంటే ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు.

# ధనుష్ మూవీ.. తెలుగు విషయంలో ఎందుకలా చేశారో?



సినిమాలో ధనుష్ సరసన కృతి సనన్ హీరోయిన్ గా నటించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు.%కోలీవుడ్ స్టార్ నటుడు, టాలెంటెడ్ హీరో ధనుష్.. వరుస సినిమాలతో దూసుకుపోతున్నవిషయం తెలిసిందే. అటు హీరోగా.. ఇటు డైరెక్టర్ గా బిజీగా గడుపుతున్నారు. రీసెంట్ గా తేరే ఇష్క్ మే మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రముఖ దర్శకుడు ఆనంద్ రాయ్ దర్శకత్వం వహించారు. మరోసారి ధనుష్ తో ఆయన వర్క్ చేశారసినిమాలో ధనుష్ సరసన కృతి సనన్ హీరోయిన్ గా నటించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ టీ సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్, కిషన్ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ నిర్మించారు. నవంబర్ 28వ తేదీన హిందీ, తమిళం భాషల్లో గ్రాండ్ గా వరల్డ్ వైడ్ గా విడుదల చేశారఅయితే రొమాంటిక్ డ్రామాగా రూపొందిన తేరే ఇష్క్ మే సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ ను అందుకుందనే చెప్పాలి. హిందీలో మొదటి రోజు రూ.16.06 కోట్లు రాబట్టిన ఆ మూవీ.. తమిళంలో దాదాపు రూ.70 లక్షలు రాబట్టింది. ఇండియా మొత్తంగా దాదాపు రూ.18 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిందీంతో తేరే ఇష్క్ మే మూవీ.. సాలిడ్ ఓపెనింగ్స్ ను రాబట్టిందనే చెప్పాలి. ముఖ్యంగా అనేక నగరాల్లో మంచి ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్ లో కూడా అదిరిపోయే రీతిలో కలెక్షన్స్ లెక్కలు కనిపించాయి. అయితే ఇప్పుడు తెలుగు డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ చేసి ఉంటే ఇంకా మంచి వసూళ్లు వచ్చేవని చెప్పడంలో డౌట్ అక్కర్లేదనిజానికి తేరే ఇష్క్ మే.. తెలుగులోనూ రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. అమర కావ్యం అనే టైటిల్ ను కూడా అనౌన్స్ చేశారు. కానీ ఏం జరిగిందో తెలియదు. థియేటర్స్ లో విడుదల చేయలేదు. అయితే హిందీ రొమాంటిక్ జోనర్ మూవీస్ ను హైదరాబాద్ మూవీ లవర్స్.. ఎంతో ఇంట్రెస్ట్ గా థియేటర్స్ లో చూస్తారుఇది ఎప్పటి నుంచి జరుగుతున్న విషయమే. అది తెలిసినా కూడా మేకర్స్.. వచ్చి ఎలాంటి ప్రమోషన్స్ చేయలేదు. అలా జరిగి ఉంటే ఇంకా వసూళు పెరిగేవి. ఇప్పటికైనా మించిపోయింది

# దండోరా' పిల్లా సాంగ్.. మెల్లగా ఎక్కేస్తోంది!




%'అగ్రవర్ణాలకు చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, వారికి ఎదురు తిరిగినా ఎలాంటి ఘటనలు జరుగుతున్నాయనే అంశంతో దండోరా రూపొందుతోంది%నేషనల్ అవార్డు విన్నింగ్ మూవీ కలర్ ఫోటో, బెదురు లంక 2012 వంటి డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలు రూపొందించి లౌక్య ఎంటర్టైన్మెంట్స్ సంస్థ మంచి క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ లో ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్న ఆ బ్యానర్.. ఇప్పుడు క్రేజీ కాన్సెప్ట్ తో దండోరా మూవీ తెరకెక్కిస్తోంఅగ్రవర్ణాలకు చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, వారికి ఎదురు తిరిగినా ఎలాంటి ఘటనలు జరుగుతున్నాయనే అంశంతో దండోరా రూపొందు తోంది. తెలంగాణ గ్రామీణ ఆచారాలు- సంప్రదాయాలు, ఎమోషన్లు, కామెడీల మేళవింపుతో తెరకెక్కుతోంది. డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ కానుకగా సినిమా రిలీజ్ కానుందిమురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్న దండరో మూవీలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మాణిక చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, అదితి తదితరులు లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ టీజర్ తో సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశారు. రీసెంట్ గా వచ్చిన టీజర్.. అందరినీ ఆకట్టుకుని సందడి చేసిందిఇప్పుడు సినిమా నుంచి రిలీజ్ అయిన పిల్ల సాంగ్.. సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. రీసెంట్ గా వచ్చిన ఆ పాట.. మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటూ చక్కర్లు కొడుతోంది. ఏ దండోరా కొట్టుకుందిరో.. గుండెల్లో గుచ్చికుందిరో.. అంటూ సాగుతున్న సాంగ్ కు పూర్ణ చారి లిరిక్స్ అందించగా.. మార్క్ కె రాబిన్ కంపోజ్ చేశారురవికృష్ణ, మాణిక చిక్కాలపై తీసిన ఆ సాంగ్ కు అదితి భవరాజు, అనురాగ్ కులకర్ణి తమ గాత్రంతో ప్రాణం పోశారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. అయితే పాట అదిరిపోయిందని నెటిజన్లు, సినీ ప్రియులతోపాటు ముఖ్యంగా సంగీత ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. రీసెంట్ టైమ్ లో వచ్చిన ది బెస్ట్ మెలోడీ అంటూ కొనియాడుతున్నారుసాంగ్ లో స్పెషల్ వైబ్ ఉందని.. మంచి ఫీల్ వస్తుందని మ్యూజిక్ లవర్స్ చెబుతున్నారు. సాంగ్ లో ప్రతి సెకండ్ కూడా అద్భుతమని అంటున్నారు. రేర్ మెలోడీ పీస్ గా కామెంట్లు పెడుతున్నారు. మెల్లగా ఎక్కుతోందని, సాంగ్ కు అడిక్ట్ అయ్యామని మరికొందరు చెబుతున్నారు. లిరిక్స్, వాయిస్, విజువల్స్, కంపోజిషన్ సూపర్ అని అంటున్నారు. రవి కృష్ణ తన యాక్టింగ్ తో పాటు స్టెప్పులతో చించేశారని ప్రశంసిస్తున్నారు. మరి మీరు ఆ పాటను విన్నారా లేదా.. వినకపోతే ఇప్పుడే వినేయండి.

# నిజ జీవిత పాత్రలో తమన్నా ట్రబుల్స్



%నిజ జీవిత పాత్రల్లో నటించాలంటే చాలా సవాళ్లను ఎదుర్కోవాలి. నిజ కథలు, నిజ జీవిత పాత్రలకు ప్రత్యేకించి అభిమానులు ఉంటారు. వారిని సంతృప్తి పరిచేలా తారలు నటించి మెప్పించాల్సి ఉంటుంది. దానికోసం చాలా కసరత్తు చేయాలి. అయితే ఇప్పుడు నిజ జీవిత పాత్రలో నటించేందుకు సిద్ధమవుతున్న తమన్నా తాను ఎలాంటి సవాల్ కి అయినా సిద్ధమేనని పేర్కొంగల్లీబోయ్ ఫేం సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు అభిజీత్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ సినీ నటుడు వి శాంతారామ్ జీవతకథతో ఇది తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి %-%చిత్రపతి వి శాంతారామ్%-% అని పేరు పెట్టారు. ఇందులో ప్రతి ఫ్రేమ్ లో తమన్నా తనను తాను నిరూపించుకోవడానికి ఆస్కారం ఉందిసిద్ధాంత్- తమన్నా ఇద్దరూ నిజ జీవిత పాత్రలలో కనిపిస్తారు. తమన్నా పాత్ర కథనాన్ని నడిపించే కీలకమైన పాత్ర. ఇది నిజంగా సవాలుతో కూడుకున్న పాత్ర. ప్రేక్షకులు ఆమెను కొత్త కోణంలో చూడగలుగుతారు కాబట్టి తమన్నా కూడా ఉత్సాహంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ చిత్రం మరాఠా, హిందీలోను రూపొందనుంది. అభిజీత్ గతంలో డాక్టర్ కాశీనాథ్ ఘనేకర్ (2018) అనే బయోపిక్ ని రూపొందించారు. చిరస్మరణీయమైన మరాఠీ చిత్రం %-%నటసామ్రాట్%-% (2016)కి అతడు దర్శకుడు. టేబుల్ నెం 21 (2013), వజీర్ (2016), బ్రీత్ (2018) వంటి హిందీ సినిమాలకు అతడు రచయితగా పని చేసారుశాంతారామ్ సేవలు అనన్య సామాన్యంభారతీయ చిత్ర పరిశ్రమకు వి. శాంతారామ్ అందించిన సేవలు అపారమైనవి. ఈ చిత్రంతో యువతరం దాని గురించి నేర్చుకుంటుందని దర్శకనిర్మాతలు భావిస్తున్నారు. కొల్హాపూర్‌లో కడు పేదరికంలో జన్మించిన ఈ వ్యక్తి, పూణేలోని బాబూరావు పెయింటర్ వద్ద పని చేస్తూ, ఫిలింమేకింగ్ లో మెళకువలు నేర్చుకున్నాడు. అటుపై జనక్ జనక్ జనక్ పాల్ బాజ్ (1955), దో ఆంఖేన్ బరా హాత్ (1957) వంటి చిత్రాలతో హిందీ చిత్ర పరిశ్రమలో మరపురాని ముద్రను వేసాడు. ఈ చిత్రం ప్రేక్షకులకు ఆయన ఒక ట్రెండ్‌సెట్టర్ ఎలా అయ్యాడో చెబుతుంది. ఈ బయోపిక్ జ్ఞానోదయం కలగజేయడంలోనే కాదు.. ఎంతో

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com